సాక్షి

24|7

తూర్పుగోదావరి

సోమవారం

28-8-2017



కాకినాడ అన్నమ్మగాటి సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యాలంటూ అభ్యర్థిస్తున్న జగన్

నీరాజనం

- జననేతకు కాకినాడ వాసుల బ్రహ్మరథం
- వెల్లువెత్తిన ప్రజాభిమానం
- వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల్లో ఉరకలేసిన ఉత్సాహం

2లో...

జననేత కోసం జనకెరటం ఎగిసిపడింది. తరలివచ్చిన అశేష జనంతో కాకినాడ ఉప్పొంగిపోయింది. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం కోసం కాకినాడ వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంతో కదం తొక్కాయి. అడుగడుగునా ప్రజలు కేరింతలు కొడుతూ అభిమాన నేతకు నీరాజనాలు పలికారు. కాకినాడలో అడుగుపెట్టిన దగ్గర నుంచి తిరిగి వెళ్లే వరకు జేజేలు పలుకుతూ 'మీ వెంటే మేము'న్నామంటూ భరోసానిస్తూ ఉత్సాహాన్ని నింపారు. 29న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో జగన్ పర్యటనను ఊహించిన దానికన్నా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయడం పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలను నింపింది.



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

కాకినాడలో
ఐకానిక్ వంతెన

2లో...

- సీఎం చంద్రబాబు హామీ
- నిరుద్యోగ భృతిని త్వరలో ప్రారంభిస్తా
- చనిపోతే రూ. 2 లక్షలు ఇస్తా
- పెద్దకర్మ రోజున సంతాప లేఖ పంపిస్తా
- ప్రసంగం ముగిస్తూ మళ్లీ మళ్లీ ప్రారంభం
- తనను నమ్మాలంటూ అభ్యర్థన



వీరవరం నుంచి కిర్లంపూడికి వాహనంలో ముద్రగడను తరలిస్తుండగా అడ్డుకుంటున్న కాపులు. (అంతరచిత్రం) రామచంద్రపురం నుంచి ముద్రగడను వాహనంలో తరలిస్తున్న పోలీసులు



ఉద్రిక్తం

మళ్లీ కిర్లంపూడిలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గత నెలలో చేపట్టిన పాదయాత్రను ప్రతి రోజూ అడ్డగిస్తుండగా... ముద్రగడ నిరసన వ్యక్తం చేస్తూ వచ్చారు. ఆదివారం కూడా అక్కడున్న పోలీసులు రోజూలానే అనుకున్నారు. బయటకు వచ్చిన ముద్రగడ పాదయాత్రకు ఉపక్రమించడంతో ఉత్కంఠ నెలకొంది.

- వివరాలు మెయిన్లో, జిల్లా 8లో...



సముద్రాన్ని మింగిన అన'కొండ'

- కాకినాడలో 75 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె
- నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన 'పచ్చ'నేత
- ప్రైవేటు భూమినీ కలిపేసుకున్న ప్రజాప్రతినిధి
- కోర్టును ఆశ్రయించిన బాధితులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

3లో...

తూర్పుగోదావరి | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

కాకినాడలో ఐకానిక్ వంతెన

సాక్షి, కాకినాడ : కాకినాడ జగన్నాథపురంలోని ఉప్పుటేరు వద్ద ఐకానిక్ వంతెన నిర్మిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారం చివరి రోజైన ఆదివారం జగన్నాథపురం వెంకటేశ్వరస్వామి దేవాలయం సెంటర్‌లో ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగించారు. జగన్నాథపురాన్ని సుందరంగా చేస్తానని హామీ ఇచ్చారు. సింగపూర్, దుబాయ్ దేశాల్లోలాగా జగన్నాథపురం ఉప్పుటేరుపై ఐకానిక్ వంతెన నిర్మాస్తానని, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఉప్పటేరుపై త్వరలో రింగురోడ్డు వస్తుందన్నారు. కాకినాడ ప్రజలు విదేశాలకు రాజమహేంద్రవరం నుంచే వెళ్లేలా విమానాశ్రయాన్ని విస్తరిస్తున్నామని, రాజానగరం నుంచి కాకినాడకు 45 నిమిషాల్లో చేరుకునేలా రోడ్డు నిర్మిస్తామన్నారు. మత్స్యకారుల జీవితాల్లో మార్పు, వెలుగు తెస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఆదివారం హ్యాపీ సండే పేరుతో ప్రజలు పనులను ఆపివేసి ఆనందంగా ఉండేలా చేశానని పేర్కొన్నారు. పందుల బెడద, కుక్కల నిర్మూలనకు ఇంజెక్షన్లు చేయించానని తెలిపారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించేలా తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకూ నెలకు రూ.2 వేల చొప్పున ఇచ్చేలా నిరుద్యోగ భృతిని త్వరలో ప్రారంభిస్తానని తెలిపారు. జగన్నాథపురంలో పేదలకు తక్కువ ధరకే ఆహారం అందించేందుకు త్వరలో అన్న క్యాంటిన్లు ప్రారంభిస్తానని తెలిపారు.

చనిపోతే రూ.2 లక్షలు ఇస్తాం..

ఇకపై ఎవరైనా 50 ఏళ్లు లోపు సహజంగా చనిపోతే చంద్రన్న బీమా పథకం ద్వారా రూ. 2 లక్షలు పరిహారం ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అదే 60 ఏళ్లు దాటిన వారు చనిపోతే ఇప్పటిలాగే రూ.30 వేలు ఇస్తామని చెప్పారు. పెద్దకర్మ రోజునే వారి ఖాతాలో డబ్బులు వేసి, సంతాప లేఖ కూడా పంపిస్తానని సీఎం స్పష్టం చేశారు. టెక్నాలజీ ద్వారా సముద్రంలో చేపలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టి మత్స్యకారుల వేటకు సహాయం అందించేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

నన్ను నమ్మండి.. ఓట్లు వేయండి...

జగన్నాథపురం సభకు మధ్యాహ్నం 3:30 గంటలకు వచ్చిన సీఎం సాయంత్రం 4:45 నిమిషాల వరకు ఉన్నారు. గంటకు పైగా మాట్లాడిన సీఎం చివరి పదిహేను నిమిషాల్లో ఆరుసార్లు ప్రసంగం ముగిస్తూ తిరిగి మాట్లాడడం ప్రారంభించారు. పదే పదే తనను నమ్మాలని అడుగుతూ టీడీపీకి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ప్రతిసారీ వైఎస్సార్‌సీపీ నేతలపై ఆరోపణలు గుప్పిస్తూ టీడీపీకి ఓట్లు వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు. మీ రుణం తీర్చుకుంటానని, మళ్లీ కాకినాడకు వస్తానని తన మామ ఎన్టీ రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ఎన్టీ రామారావు అమర్ రహే అంటూ సభికులతో పలికించారు.



కాకినాడ : కాకినాడ డెయిరీ ఫారం సెంటర్‌లో సభలో ప్రసంగిస్తున్న జగన్



అన్నమ్మఘాటీ సెంటర్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న జగన్

నీరా'జనం'

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం 11.30 గంటల సమయంలో నేరుగా కాకినాడలోని అన్నమఘాటీ సెంటర్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి చేరుకోగానే 'జై జగన్' అంటూ నినాదాలు చేస్తూ పార్టీ కేడర్ బాణా సంచా కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు పాలనా చర్యలను ఎండగడుతూ ఆయన చేసిన ప్రసంగం కాకినాడ వాసులను విశేషంగా ఆకట్టుకుంది. నాడు వైఎస్ అమలు చేసిన పథకాలు, ప్రస్తుతం చంద్రబాబు సర్కార్ వాటిని నిర్వీర్యం చేస్తున్న తీరును వివరిస్తూ చేసిన ప్రసంగం ప్రజలను ఆలోచింపచేసింది. పర్యటనలో భాగంగా ఆయన ఘాటీ సెంటర్ నుంచి చంద్రిక థియేటర్, ఎన్టీఆర్ వారధి మీదుగా టూటౌన్ పోలీస్‌స్టేషన్, సినిమా రోడ్డు నుంచి ఆయన పర్యటన కొనసాగింది. అనేకచోట్ల జగన్‌తో కరచాలనం చేసేందుకు, మాట్లాడేందుకు మహిళలు, యువత ఉత్సాహం చూపించారు.

దారి పొడవునా పలకరింపులు...

మార్గమధ్యలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు ముస్లిం మహిళలు కూడా జగన్‌ను కలిసి సమస్యలు వివరించారు. ఎన్నికల్లో ఓట్ల పంపిణీపై ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నిస్తే తిరిగి తమపై కేసులు పెడుతున్నారంటూ మరికొందరు జగన్ దృష్టికి తీసుకువెళ్ళారు. జగన్‌తో సెల్ఫీలు దిగడానికి కొందరు ఆసక్తి చూపడం, వారిని ప్రోత్సహిస్తూ జగన్ సెల్ఫీలు దిగారు. అక్కడి నుంచి సాయంత్రం నాలుగు గంటలకు సినిమా రోడ్డు, సాంబమూర్తిప్లై ఓవర్ మీదుగా డైరీఫారం సెంటర్‌కు చేరుకుని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సభావేదిక వద్దకు వచ్చిన వృద్ధులను, ఆత్మీయంగా పలుకరించి వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలంటూ ఆయన వినమ్రంగా ఓటర్లను అభ్యర్థించారు.

జగన్ పర్యటనలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి, జిల్లా పరిశీలకులు ధర్మాన ప్రసాదరావు, మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, పి.పార్థసారథి, మోపిదేవి వెంకటరమణ, కొప్పన మోహనరావు, పినిపే విశ్వరూప్, సినీనటి, ఎమ్మెల్యే ఆర్‌కే రోజా, సినీనటుడు విజయ్‌చందర్, సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆళ్ళనాని, మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు దాడిశెట్టి రాజా, వంతల రాజేశ్వరి, చిర్ల జగ్గిరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, సిటీ కో–ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు పెండెం దొరబాబు, రౌతు సూర్యప్రకాశరావు, అల్లూరు కృష్ణం రాజు, పాముల రాజేశ్వరిదేవి, బొత్స అప్పలనర్సయ్య, ధర్మాన కృష్ణదాస్, కారుమూరి నాగేశ్వరరావు, గురునాధరెడ్డి, వివిధ నియోజకవర్గాల కో–ఆర్డినేటర్లు తోట సుబ్బారావునాయుడు, పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, ముత్యాల శ్రీనివాస్, బొంతు రాజేశ్వరరావు, కొండేటిచిట్టిబాబు, డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, వేగుళ్ళ పట్టాభిరామయ్యచౌదరి, వేగుళ్ళ లీలాకృష్ణ, పితాని బాలకృష్ణ, ఆకుల వీర్రాజు, గిరజాల బాబు, జెడ్పీ ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కం పూడి రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శులు శెట్టిబత్తుల రాజబాబు, అత్తిలి సీతారామస్వామి, రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, మిండుకుదిటి మోహన్, వట్టికూటి రాజశేఖర్, నక్కా రాజబాబు, చెల్లుబోయిన శ్రీను, జిల్లా యువజన, మహిళా, ఎస్సీ,ప్రచార, మైనార్టీ విభాగాల అధ్యక్షులు అనంత ఉదయభాస్కర్, కొల్లి నిర్మలాకుమారి, పెట్టా శ్రీనివాస్, సిరిపురపు శ్రీనివాస్, అబ్దుల్ బషీరుద్దీన్, వైఎస్సార్ సీపీ కాకినాడ నగర అధ్యక్షుడు ఆర్‌వీజేఆర్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి గుర్రం గౌతమ్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రచారం

- ఆగని ప్రలోభాలు
- టీడీపీ నేతల బరితెగింపు
- విచ్చలవిడిగా డబ్బు పంపిణీ
- మంచినీరులా మద్యం ప్రవాహం
- పట్టుకున్న వారిపై పోలీసు కేసులు



సాక్షి ప్రతినిధి, కాకినాడ : కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి తెరపడినా అధికార టీడీపీ నేతల ప్రలోభాలకు మాత్రం ఎక్కడా అడ్డుకట్ట పడడం లేదు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కోట్లాది రూపాయలు డంప్ చేసిన అధికార పార్టీ యథేచ్ఛగా డబ్బు పంపిణీ చేసింది. ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.3 వేలు వరకు బహిరంగంగానే పంపిణీ చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం గుడ్లప్పగించి చూస్తున్నారు.

ప్రచారానికి తెర– వ్యూహ ప్రతివ్యూహాల్లో నిమగ్నం

గత 17 రోజులుగా జరుగుతున్న ప్రచారానికి ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు తెరపడింది. మైకుల హోరు, ప్రచార ర్యాలీలు, సభలు, సమావేశాలతో దద్దరిల్లిన కాకినాడ నగరంలో సాయంత్రమయ్యాక నిశ్శబ్ద వాతావరణం నెలకుంది. కాకపోతే, తెరవెనుక ప్రచారం ఊపందుకుంది. వ్యూహ ప్రతి వ్యూహాల్లో అభ్యర్థుల తోపాటు రాజకీయ పార్టీ నాయకులు నిమగ్నమయ్యారు. బలబాలను చూసుకుని ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఏం చేస్తే ఓట్లు పడతాయో తెలుసుకునే పనిలో పడ్డారు. లోపాయికారీగా బేరసారాలు సాగిస్తున్నారు.

జోరుగా పంపిణీ – ఫిర్యాదు చేస్తే కేసులు

ఓటర్లను ఆకర్షించేందుకు టీడీపీ నేతలు పడరానిపాట్లు పడుతున్నారు. హైకమాండ్ నుంచి వచ్చిన సొమ్ముతోపాటు మద్యం పంపిణీ కూడా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఓటుకి రూ. వెయ్యి నుంచి రూ.3 వేల వరకు పంపిణీ చేస్తున్నారు. కొన్నిచోట్ల బల్క్‌గా ఓట్లు కొనుగోలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఎక్కడైనా ప్రతిఘటన ఎదురైతే పోలీసులను అడ్డంపెట్టుకుని ఎదురుదాడికి తెగబడుతున్నారు. మద్యం, డబ్బు పంపిణీపై ఫిర్యాదులు చేస్తే ప్రత్యర్థులపైనే కేసులు నమోదు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. డబ్బు పంపిణీ చేస్తున్నారని ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నిస్తే రెండు రోజుల క్రితం 34వ డివిజన్ అభ్యర్థి పసుపులేటి వెంకటలక్ష్మి భర్త, జిల్లా కార్యవర్గ సభ్యుడు పసుపులేటి చంద్రశేఖర్‌ను అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్‌లోనే ఉంచారు. 30వ డివిజన్‌లో కూడా ఇదే పరిస్థితి ఎదురై కొంతమందిని స్టేషన్‌కు తరలించిన తీరు వివాదాల కు దారితీస్తోంది. తాజాగా యూనిస్ అనే మరో ముస్లిం యువకుడిని కూడా పోలీసులు అన్యాయంగా స్టేషన్‌కు తరలించిన తీరు అనేక విమర్శలకు తావిచ్చింది.

ఉద్యోగులకూ ఎర

ఓ వైపు మద్యం, డబ్బు పంపిణీతోపాటు ప్రభుత్వ ఉద్యోగులను కూడా ప్రలోభపెట్టేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. సర్వే, ఇంటెలిజెన్స్ నివేదికలు ప్రతికూలంగా రావడంతో స్వయంగా మంత్రులు దిగి ప్రభుత్వంలో పనిచేసే ఉద్యోగులే లక్ష్యంగా కోడ్ ఉల్లంఘించి మరీ సమావేశాలు పెడుతున్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు టీడీపీకి అనుకూలంగా పనిచేయాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. మరో వైపు ఆయా ఉద్యోగుల బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులను కూడా టీడీపీకి ఓటు వేసేలా పనిచేయాలంటూ ఒత్తిడి పెంచుతున్నారు.

కనిపించని స్పెషల్ స్క్వాడ్...

మద్యం,డబ్బు పంపిణీపై చర్యలు తీసుకునేందుకు నిఘా పెట్టేందుకు ఏర్పాటైన స్క్వాడ్‌లు మొక్కుబడిగానే పనిచేస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. నగరం మొత్తం మీద అధికారులు, పోలీసులు మూడు ప్రత్యేక స్క్వాడ్‌లు పనిచేస్తున్నాయి. ఎక్కడ చూసినా అధికార పార్టీ ప్రలోభాలు పెచ్చుమీరిపోతున్నా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడంలేదు.

పోలీసులు అన్యాయంగా వేధిస్తున్నారు

జగన్‌కు ముస్లింల మొర

కాకినాడ :

అకారణంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి వేధిస్తున్నారంటూ ముస్లింలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ సినిమా రోడ్డు మీదుగా ప్రచారంలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డికి ఆదివారం సాయంత్రం పలువురు ముస్లింలు తమ ఆవేదన తెలియజేశారు. ముస్లిం యువకుడు యూనిస్‌ను పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి వేధిస్తున్నారంటూ వాపోయారు. ఎలాంటి తప్పూ చేయకపోయినా చేతిలో ఓటర్ల లిస్టుతో వెళ్తున్న యూనిస్‌ను స్టేషన్‌కు పిలిపించి ఇబ్బంది పెడుతున్నారన్నారు. డివిజన్‌లో వైఎస్సార్‌సీపీకి ముస్లింలు అనుకూలంగా ఉండడం, పార్టీకి మద్దతుగా ప్రచారం చేస్తుండడంతో జీర్ణించుకోలేక ఇలాంటి వేధింపులకు పాల్పడుతున్నారని జగన్ దృష్టికి తీసుకొచ్చారు. అతనిని విడిపించేందుకు జోక్యం చేసుకోవాలని సుమారు 60 మంది ముస్లింలు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో జగన్ ప్రచార రథం వద్దకు వచ్చి వేడుకున్నారు. వెంటనే స్పందించిన జగన్ ఈ అంశాన్ని జిల్లాపార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు వచ్చి పరిష్కరిస్తారని, అధైర్యపడవద్దంటూ భరోసా ఇచ్చారు. యూనిస్ తండ్రితో కూడా మాట్లాడి ధైర్యం చెప్పారు.అంతకుముందు యూనిస్‌ను అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ ముస్లింలు, పలువురు స్థానికులు పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు. జగన్‌ను కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు అబ్దుల్ బషీరుద్దీన్, కాకినాడనగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు అక్బర్ అజామ్, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యుడు పసుపులేటి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



జగన్‌మోహన్‌రెడ్డికి సమస్యను వివరిస్తున్న ముస్లింలు



ముస్లిం యువకుడు యూనస్‌ను వేధిస్తున్నారంటూ త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, ముస్లింలు

కాకినాడ శివారులో సముద్రం సమీపంలో ప్రజాప్రతినిధి ఆక్రమించి, కంచెవేసిన పర్ర భూములు



సముద్రాన్ని మింగిన అనకొండ



- కాకినాడలో 75 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె
- నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన 'పచ్చ'నేత
- ప్రైవేటు భూమి కలిపేసుకున్న ప్రజాప్రతినిధి
- కోర్టును ఆశ్రయించిన బాధితులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- ప్రజా ప్రతినిధికి వత్తాసు పలుకుతున్న వైనం

సాక్షి, కాకినాడ :

నిన్న.. విశాఖపట్నంలో లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ భూముల రికార్డులను తారుమారు చేసి అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలు ఆక్రమించారు. తీగలాగితే డొంక కదిలినట్లు టీడీపీ నేతల కబ్జాల బాగోతం ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఇందుకు సహకరించిన అధికారులు ఇరుక్కుంటున్నారు.

నేడు.. ఈ జిల్లాలో.. అదీ జిల్లా కేంద్రం కాకినాడలో అధికారపార్టీ అన'కొండ' ఏకంగా సముద్ర పోరంబోకు భూములనే ఆక్రమించారు. ఏకంగా వాటికి నకిలీ దస్తావేజులు సృష్టించారు. కాకినాడ శివార్లలో అమలాపురం వెళ్లే రోడ్డులో మహాలక్ష్మి నగర్, ఏటిమొగ ప్రాంతాల మధ్య సముద్ర పర్ర భూములకు రాళ్లతో సరిహద్దులు ఏర్పాటు చేశారు. దాదాపు 75 ఎకరాల భూమికి చుట్టూ కంచె వేసేందుకు పెద్ద రాళ్లను పాతారు. సముద్రానికి ఆనుకుని ఉన్న పోరంబోకు భూములను సొంతం చేసుకోవాలనే కుతంత్రం ఆ అన'కొండ'కు ఎప్పటి నుంచో ఉంది. తాను ప్రజాప్రతినిధిగా గెలిచి, పార్టీ అధికారంలోకి రాగానే తన వ్యూహాన్ని పక్కాగా అమలు పరిచారు. రూరల్ సర్వే నబర్ 230/1, 230/2లో 47 ఎకరాల భూమి తనదని ఏకంగా దస్తావేజులు సృష్టించారు. ఆ భూమితో పాటు చుట్టుపక్కల ఉన్న భూమిని కలుపుతూ దాదాపు 75 ఎకరాలకు కంచె వేసేందుకు ఏర్పాట్లు చేశారు.

ఇందులో రూరల్ సర్వే నంబర్ 228లో రైఫిల్ రేంజ్ (బ్రిటిష్ హయాంలో ఫైరింగ్ సాధనకు వాడిన భూమి) భూమి ఏడు ఎకరాలు కూడా ఉంది. పూర్వం ఈ భూముల్లో సముద్రం ఆటుపోట్లకు గురి అయినప్పుడు, తుపాను సమయంలో సముద్ర నీరు వచ్చేది.1980 దశకంలో వచ్చిన భారీ తుపాన్ల వల్ల సముద్రం ఒడ్డున పెద్ద ఎత్తున ఇసుక మేటలు వేసింది. అప్పటి నుంచి ఈ భూముల్లోకి సముద్ర జలాలు రావడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు.

ప్రైవేటు భూమి ఆక్రమణ..

ప్రభుత్వ భూమితోపాటు పనిలో పనిగా ఆ అన'కొండ' ప్రైవేటు భూములను కూడా మింగాలని చూసింది. మహాలక్ష్మినగర్ వైపు టౌన్ సర్వే నంబర్లు 1837, 1838లలో ఉన్న భూమిని కలుపుతూ సరిహద్దు రాళ్లు పాతారు. దీనిపై ఆ భూములకు సంబంధించిన వారు న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ వివాదం ప్రస్తుతం విచారణలో ఉంది.



ఆక్రమించిన భూమిలోకి మురుగు రాకుండా మురుగు కాలువను మళ్లిస్తూ ఇటీవల చేపట్టిన నిర్మాణం

మేజర్ డ్రైనేజీ పూడ్చివేత

ఆక్రమించిన ప్రభుత్వ భూమిలోకి వెళుతున్న మురుగునీరును ఆపేందుకు ఆ ప్రజా ప్రతినిధి ఏకంగా నగరపాలక సంస్థ ప్రధాన మురుగు కాలువను మూసివేయించారు. ఈ కాలువ ద్వారా జగన్నాథపురం, రామారావుపేట, గోపాల పేట, గోపీకృష్ణా కాలనీ, ముత్తానగర్‌ల నుంచి మురుగు వచ్చి సముద్రంలో కలుస్తుంది. అయితే ఏడాది క్రితం డ్రైనేజీని మూసివేయించిన ఆ అన'కొండ' ఇళ్ల మధ్య నుంచి మరో వైపు డ్రైనేజీని మళ్లించారు. ఏటిమొగ వైపున గుడిసెలు వేసుకుని నివసిస్తున్న తన సామాజిక వర్గ ప్రజలను ఖాళీ చేయించేందుకు ఆ ప్రజా ప్రతినిధి బెదిరింపుల పర్వానికి తెరలేపారు.

రెవెన్యూ అధికారుల వత్తాసు..

ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ఆ ప్రజా ప్రతినిధికి కొందరు రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. దాదాపు 75 ఎకరాలు ఆక్రమించుకుని రాళ్లు పాతినా ఆ యంత్రాంగం ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. పైగా అది జిరాయితీ భూమి అంటున్నారు. సర్వే 230 వరకు ప్రైవేటు భూమి అని కాకినాడ రూరల్ తహసీల్దార్ జె.సింహాద్రి చెబుతున్నారు. 47 ఎకరాలు తనదంటూ ప్రజా ప్రతినిధి కంచె వేసిన ప్రాంతంలో సముద్ర పోరంబోకు భూమి, రైఫిల్ రేంజ్ భూమితో కలిపి మొత్తం 75 ఎకరాలకు కంచె వేశారని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా ప్రైవేటు భూమిలో తాము జోక్యం చేసుకోబోమన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి కొనుగోలు చేసినట్లు చెబుతున్న భూమి తాలుకూ పూర్వాపరాలు తెలిపే లింకు డాక్యుమెంట్లు ఇవ్వాలని అడగ్గా సమాధానం దాటవేశారు. స్థానిక ప్రజాప్రతినిధి ఆ భూమిని ఎవరి వద్ద, ఎప్పుడు కొనుగోలు చేశారు, ఎక్కడ, ఎప్పుడు ఎవరు రిజిస్టర్ చేశారు అన్న ప్రశ్నలకు యంత్రాంగం వద్ద సమాధానాలు లేవు. రెవెన్యూ ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే 75 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల చెర నుంచి విడిపించవచ్చు.


విద్యుదాఘాతంతో యువకుడి మృతి



మృతుడు రాజబాబు

జగ్గంపేట : కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన యువకుడు పిట్టా రాజబాబు (35) ఆదివారం ఉదయం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు వివరాలు ప్రకారం బహిర్భూమికి వెళుతున్న రాజబాబు పక్కనే ఉన్న కొబ్బరి ఆకును పట్టుకోవడంతో దానిపై పడిన విద్యుత్ తీగ వల్ల విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. రాజబాబుకు ఇద్దరు పిల్లలు ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

మరో ఘటనలో విద్యార్థికి అస్వస్థత



చికిత్స పొందుతున్నసంతోష్

కాకినాడ క్రైం: వినాయక మండపంలో విద్యుత్ స్విచ్ బోర్డు నుంచి సంభవించిన విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి తీవ్ర గాయాలపాలైన సంఘటన తూరంగిలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక మేకల కబేళా ప్రాంతంలో వినాయక నవరాత్రిని పురస్కరించుకుని వినాయక మండపంలోకి వెళ్లిన 17 ఏళ్ల దేవరాల సంతోష్‌కు మైక్‌సెట్, లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన స్విచ్‌బోర్డు విద్యుత్ వైరు తగిలి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. స్థానికులు చికిత్స కోసం అతనిని కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంతోష్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సంతోష్ స్థానిక ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి చదువుతున్నట్లు తండ్రి మాల్యాద్రి తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

లొల్ల (ఆత్రేయపురం) : ఒంటిపై తీవ్ర రక్తపు గాయాలతో అనుమానాస్పద స్థితిలో ఉన్న 25 ఏళ్ల వయసున్న యువతి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఆదివారం ఆత్రేయపురం మండలం లొల్ల నుంచి ర్యాలి వెళ్లే జెడ్పీ రోడ్డులో మురికి కాలువ పక్కన పడి ఉన్న మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జేమ్స్ రత్నప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని యువతి మృత దేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. యువతి ఒంటిపై తీవ్రరక్తపు గాయాలను గుర్తించిన స్థానికులు లైంగిక దాడి చేసి అనంతరం హత్య చేసి కాలువ పక్కన పడేసి ఉంటారని భావిస్తున్నారు. ఎస్సై వివరణ కోరగా యువతిపై గాయాలు ఉన్న విషయం వాస్తవమేనని, అలాగే మృతురాలి కుడి చేతిపై రాజేశాంతి అమ్మ, ఎడమ చేతిపై ప్రసాద్‌రాజ అని పచ్చబొట్లు ఉన్నాయి. మృతురాలి శరీరంపై గ్రీన్, పింక్ రంగుల పంజాబీ డ్రెస్, ఎడమ చేతికి వాచీ ఉందని తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన యువతిగా అనుమానిస్తున్నట్లు భావిస్తున్నామని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జేమ్స్ తెలిపారు.

శిశుగృహాకు చేరిన పసికందు

- వెన్నెలగా నామకరణం
- పెంచుకునేందుకు ముందుకువస్తున్న పలువురు దంపతులు

గంగవరం (రంపచోడవరం) :

ఎర్రంపాలెం గిరిజన గ్రామంలో లభ్యమైన అనాథ శిశువును మాతా, శిశు సంక్షేమ శాఖ కాకినాడ శిశుగృహాలో అప్పగించారు. శనివారం గంగవరం మండలం ఎర్రంపాలెంలో ఓ గుర్తు తెలియని మహిళ ఆడ శిశువుకు జన్మనిచ్చి తుప్పల్లో వదిలి వెళ్లిన ఘటన పాఠకులకు తెలిసిందే. లభ్యమైన పసికందుకు ఎర్రంపాలెం గ్రామస్తులు రక్షించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలను అందించారు. తహసీల్దార్ చిన్నారావు, ఎస్సై రామలింగేశ్వరరావు పసికందును ఐసీడీఎస్ సీడీపీఓ జి.ఉషకు అప్పగించగా వారు శనివారం రాత్రి కాకినాడ శిశుగృహకు ఆమెను చేర్చారు. ఎంతో అందంగా చూడ ముచ్చటగా ఉన్న ఆ పసికందుకు వెన్నెల అనే పేరు పెట్టి శిశుగృహ ప్రతినిధి వెంకట్‌కు అప్పగించినట్లు ఐసీడీఎస్ సీడీపీఓ జి.ఉష తెలిపారు. పసికందు ఆరోగ్యం బాగానే ఉందని సీడీపీఓ తెలిపారు. ఈ శిశువుకు సంబంధించిన వారు వస్తే శిశువును అప్పగిస్తామని నెలరోజులు వరకు చూస్తామని అనంతరం శిశువును పెంచుకొనేందుకు అర్హులైన వారికి అప్పగిస్తామని శిశుగృహ ప్రతినిధులు తెలిపారని సీడీపీఓ ఉష తెలిపారు.



పసికందును శిశు గృహలో అప్పగిస్తున్న సీడీపీఓ ఉష

శిశువును పెంచుకొనేందుకు విజ్ఞప్తి

కాగా శిశువును పెంచుకొనేందుకు చాలా మంది దంపతులు ముందుకువస్తున్నారు. ప్రధానంగా ఆ పసికందును రక్షించిన మునగాడ లక్ష్మి దంపతులు ఆ శిశువును తమకు పెంచుకోడానికి ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

గల్లంతైన యువకుడు సురక్షితం

ఊపిరి పీల్చుకున్న పోలీసులు

బి.దొడ్డవరం (మామిడికుదురు) :

వైనతేయ గోదావరి నదిలో శనివారం రాత్రి గల్లంతైన స్థానిక యువకుడు ద్వారా సతీష్ ఆదివారం ఉదయం సురక్షితంగా ఇంటికి చేరుకున్నాడు. కానిస్టేబల్ కొడతాడన్న భయంతో అతడి నుంచి తప్పించుకు పారిపోయి గోదావరి నదిలో దూకినట్టు సతీష్ చెప్పాడు. నదిలో ఈదుకుంటూ వెళ్లి మధ్యలో ఉన్న పెరుగులంక ఒడ్డుకు చేరుకున్నానన్నాడు. మధ్యలంక ఒడ్డున నడుస్తూ మూడు గంటల సమయంలో కేకలు పెట్టగా పడవ వేసుకుని స్థానికులు వచ్చి తనను ఒడ్డుకు చేర్చారని చెప్పాడు. జూన్ 13వ తేదీన తాను కడలికి చెందిన యువతిని ప్రేమ వివాహం చేసుకున్నానని తెలిపాడు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తానని, నా భార్య నాపై కేసు పెట్టిందని ఈ నెల 25న పోలీసుల నుంచి ఫోన్ రావడంతో మామిడికుదురులోని నగరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లానన్నాడు. పోలీసుల అదుపులో ఉన్న తనను బి.దొడ్డవరంలోని మేనమామ ఇంటికి కానిస్టేబుల్ తీసుకు వచ్చాడని చెప్పాడు. మేనమామ ఇంటి వద్ద ఉన్న తన భార్య దుస్తుల కోసం తనను అక్కడకు తీసుకువచ్చారని, ఇంటి దగ్గర ఎవరూ లేకపోవడంతో ఇంటికి వేసి ఉన్న తాళం బద్దల కొట్టమని కానిస్టేబుల్ చెప్పాడని లేదంటే కొడతాడన్న భయంతో అతని నుంచి తప్పించుకుని పారిపోయి గోదావరిలో దూకేశానన్నాడు. నదిలో గల్లంతైన సతీష్ సురక్షితంగా ఒడ్డుకు చేరుకోవడంతో స్థానికులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



ఒడ్డుకు సురక్షితంగా చేరుకున్న సతీష్

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

శనీశ్వరుని అభిషేకం నూనె సరఫరాకు టెండర్లు

మండపల్లి(కొత్తపేట) :

స్థానిక శ్రీ ఉమా మందేశ్వర (శనీశ్వర) స్వామి అభిషేకానికి సంబంధించిన ముడి నువ్వుల నూనె సరఫరాకు టెండర్లు పిలుస్తున్నట్టు దేవాదాయ–ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, దేవస్థానం ఈఓ వీవీవీఎస్ఎన్ మూర్తి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 1 నుంచి నవంబరు 30 వరకూ 3 నెలలు కాలపరిమితికి ముడి నువ్వుల నూనె సరఫరా చేసేందుకు ఈ నెల 30న మధ్యాహ్నం 2 గంటలకు టెండర్లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

30న హుండీల లెక్కింపు

శనీశ్వరస్వామి ఆలయంతో పాటు ఆ ఆలయ క్షేత్ర పాలకుడు శ్రీవేణుగోపాలస్వామి హుండీలను ఈ నెల 30 ఉదయం 10 గంటలకు తెరిచి లెక్కించనున్నట్టు ఏసీ అండ్ ఈఓ మూర్తి తెలిపారు.

విద్యుత్ సమస్యలపై రేపు సదస్సు

రంపచోడవరం : విద్యుత్ వినియోగదారులు సమస్యలపై మంగళవారం రంపచోడవరం అసిస్టెంట్ డివిజన్ ఇంజనీరింగ్ కార్యాలయంలో సదస్సు నిర్వహిస్తున్నారు. విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ డి.ధర్మారావు ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఏజెన్సీ ఏడు మండలాల వినియోగదారులు రాతపూర్వకంగా విద్యుత్ బిల్లులతో పాటు మీటర్ సమస్యలు పరిష్కారం కోసం సంప్రదించాలని విద్యుత్ ఏడీఈ తెలిపారు.

కశ్యప పింఛను పథకానికి గడువు పెంపు

అనపర్తి : ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న కశ్యప పింఛను పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబరు 15 వరకూ గడువు పెంచినట్టు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ రాణి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద కుటుంబాల్లో గల వృద్ధ, వికలాంగ బ్రాహ్మణులకు కశ్యప పింఛను పథకం ద్వారా నెలకు రూ.వెయ్యి వంతున అందిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం పథకాన్ని మరింత విస్తరిస్తూ వివిధ కారణాలతో భర్తను వదలి ఒంటరిగా ఉంటున్న మహిళలకు రూ.వెయ్యి, వృద్ధాశ్రమాల్లో ఉంటూ నెలవారీ ఎన్టీఆర్ భరోసా పింఛను సొమ్ము అందుకుంటున్న లబ్ధిదారులకు అదనంగా బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ద్వారా రూ.2వేలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. దీనికి గాను అర్హులైన లబ్ధిదారులు స్థానిక నియోజకవర్గ కోఆర్డినేటర్‌ను సంప్రదించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సెప్టెంబరు 15లోగా సమర్పించాలని శ్రీనివాస్ సూచించారు.

నేడు షెడ్యూల్డు తెగల సంక్షేమ శాసనసభ కమిటీ పర్యటన

కాకినాడ సిటీ : షెడ్యూల్డు తెగల సంక్షేమంపై రాష్ట్ర శాసనసభ కమిటీ జిల్లాలో సోమవారం పర్యటించనుంది. కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు నేతృత్వంలో సభ్యులు, ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, టి.రత్నాబాయి, ఎమ్మెల్యే బి.చిరంజీవులు, కె.సూర్యనాగ సన్యాసిరాజు, జి.వీరాంజనేయులు, బి.ప్రసాద్, కె.అప్పలనాయుడు, జి.ఈశ్వరి, పి.పుష్పశ్రీవాణి, వి.రాజేశ్వరిలతో కూడిన కమిటీ పర్యటిస్తున్నది. ఉదయం 9 గంటలకు రాజమహేంద్రవరంలో బయలుదేరి 10 గంటలు ఏజెన్సీలోని నరసాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించనుంది. 10.30 గంటలకు రంపచోడవంరలోని యూత్ ట్రెనింగ్ సెంటర్, 10.45కు ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించనుంది. 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఐటీడీఏ మీటింగ్ హాల్లో షెడ్యూల్డ్ తెగల సంస్థలు, వ్యక్తుల నుంచి అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి మీటింగ్ హాల్లో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కార్యక్రమాలు, రిజర్వేషన్ల అమలుపై పలు శాఖల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు ఇక్కడ నుంచి బయలుదేరి విజయవాడకు వెళతారు.

బొల్లినేనిలో శిక్షణ

కంబాలచెరువు (రాజమహేంద్రవరంసిటీ) : బొల్లినేని మెడిస్కిల్ ఆధ్వర్యంలో మెడికల్ కోచింగ్, బిల్లింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు మెడిస్కిల్ సెంటర్‌హెడ్ సీహెచ్ నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. నాలుగు నెలలపాటు ఇచ్చే ఈ శిక్షణలో ఎస్టీ విద్యార్థులకు ఉచిత వసతి, రవాణా, భోజనంతో పాటు ఉచిత కోర్సు అందించనున్నామన్నారు. ఇతర కులాల వారికి తగు రుసుముతో శిక్షణ ఉంటుందని, దీనికి బీఎస్సీ (సీబీజెడ్, ఎంఎల్‌టీ), బీపీటీ, బీ.ఫార్మా, ఎం.ఫార్మా, ఎమ్మెస్సీ, వైద్య రంగంలో శిక్షణ పొందిన డిగ్రీ, పీజీ విద్యార్థులు దీనికి అర్హులన్నారు. కోర్సుల అనంతరం ఉపాధి అవకాశం కల్పించబడునన్నారు. మూడు నెలల పాటు జీడీఏ కోర్సు ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా అందించనున్నామన్నారు. వివరాలకు ఈ నెల 31వ తేదీలోగా ఫోన్ నెంబర్ 7337362530లో సంప్రదించాలన్నారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	9,000 – 9,400
కొత్త కొబ్బరి (రెండో రకం)	8,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	10,000
గటగట (వెయ్యి)	6,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9,000
గటగట (వెయ్యి)	5,500
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	7,800 – 8,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	8,000 – 8,300
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,180
ఒక కిలో	160

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు: ఉచిత గదులు, రూ.50 గదులు, రూ.100 గదులు, రూ.500 గదులు ఖాళీ లేవు.

సేవలు : సహస్రదీపాలంకరణ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్


వెనామీ ప్రాన్ (కిలో ఒక్కంటికి రూ.ల్లో)

20	కౌంట్	620	46–47 ,,	370
25	,,	520	50 ,,	360
30	,,	450	51–60 ,,	330
32	,,	430	63–70 ,,	310
40	,,	410	73–80 ,,	290
42	,,	390	83–90 ,,	270
43–45 ,,		380	93–100 ,,	250

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ఠ	గరిష్ఠ
కర్పూర	150	450
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	100	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	430
చక్కెరకేళీ (ఎరుపు)	300	600

అన్నవరం సమాచారం



అన్నవరం : సత్యదేవుని ఆలయానికి సోమవారం వచ్చే భక్తులకు స్వామి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50, ఇతర సత్రాల్లో 100 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామిని ఆదివారం 15 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామి వ్రతాలు 1,671 జరిగాయి. 31 మంది భక్తులు సత్యదేవుని నిత్యకల్యాణం టిక్కెట్లు కొనుగోలు చేసి స్వామి కల్యాణంలో పాల్గొన్నారు. సత్యదేవుని నిత్యాన్నదానపథకానికి రూ.60 వేల విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.15 లక్షల ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నెంబర్: 08868–239999

రిసెప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

W

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసియత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్ఠం : 31.0° / కనిష్ఠం : 26.8°

నేడు : ఈదురు గాలులతో ఓ మోస్తరు వాన కురవొచ్చు. ఉదయం వేడిగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమౌతుంది. గరిష్ఠం : 33డి. కనిష్ఠం:27 డి.

రేపు : పలుచోట్ల వర్షం పడవచ్చు. ఆకాశం మేఘావృత మౌతుంది. ఉదయం నుంచి తేలికపాటి గాలులు వీస్తాయి. గరిష్ఠం : 32 డి. కనిష్ఠం : 27 డి.

బుధవారం : పలు ప్రాంతాల్లో వాన పడొచ్చు. తేలికపాటి గాలులువీస్తాయి.ఆకాశంమేఘావృమౌతుంది. గరిష్ఠం : 32 డి. కనిష్ఠం : 26 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయులుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.

విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002



సాక్షి

మన రాజమహేంద్రవరం సిటీ

5 తూర్పుగోదావరి | సోమవారం | ఆగస్టు | 28 | 2017

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745

పంచాయతీ ఆదేశాలు బేఖాతరు



పిడింగొయ్యి పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి పక్కన జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

- యథేచ్ఛగా కట్టడాల నిర్మాణం
- ఫీజు చెల్లించకుండా, అనుమతి లేకుండా పనులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

రాజమహేంద్రవరం రూరల్ :

పంచాయతీకి కన్వర్షన్ ఫీజు చెల్లించకుండా, ప్లాన్ అనుమతులు లేకుండా జాతీయ రహదారి పక్కనే ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నారు. పంచాయతీ అధికారులు జారీ చేసిన నోటీసులను సదరు యాజమాన్యం తీసుకోకుండా వెనక్కు పంపించేస్తోంది. ఈ అక్రమ కట్టడంపై ఉన్నతాధికారులైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే. వివరాల్లోకి వెళితే.. పిడింగొయ్యి పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి పక్కన శ్రీమహాలక్ష్మి మార్కెట్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో సర్వే నెంబరు 342/2, 343/2బీ, 347ల్లో సుమారు 11.23 ఎకరాల్లో 330 షాపుల తో పాటు గ్రూపు దేవాలయాలు, ఏసీ కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపడుతున్నారు.

ఈ స్థలానికి సంబంధించి కన్వర్షన్ ఫీజు జీవో ప్రకారం 14 శాతం కింద సుమారు రూ.ఆరుకోట్లు చెల్లించాలి. ఫీజు చెల్లించేవరకూ నిర్మాణాలు జరపవద్దని అప్పటి పంచాయతీ కార్యదర్శి కేవీఎస్ఎస్ఎస్ మూర్తి రిజిస్టర్ పోస్టు ద్వారా, పంచాయతీ సిబ్బంది ద్వారా పంపించిన నోటీసులను శ్రీమహాలక్ష్మి మార్కెట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తీసుకోకుండా వెనకకు పంపించేసినట్టు అధికారులు చెబుతున్నారు.

అనుమతి లేకుండా..

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలను ఎటువంటి అనుమతి లేకుండానే ప్రారంభించేశారు. ప్లాన్ లేకుండా సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటే నిలుపుదల చేయించే అధికారులు.. పెద్దస్థాయి మార్కెట్ నిర్మాణం పనులు నిలుపుదల చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీని వెనుక అధికారపార్టీ నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. నగరపాలకసంస్థతో పాటు రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీలను పర్యవేక్షిస్తున్న నగరపాలకసంస్థ కమిషనర్ ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై అధికార పార్టీ నాయకుల ఒత్తిడి అధికంగా ఉన్నట్టు బహిరంగానే అనుకుంటున్నారు.

నిర్మాణాలను నిలిపివేయాలి

పంచాయతీకి రూ.ఆరు కోట్ల కన్వర్షన్ ఫీజు చెల్లించకుండా, అనుమతులు లేకుండా షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం తగదు. పంచాయతీ ఆదాయానికి గండికొట్టడం సరికాదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– బొప్పన సుబ్బారావు, మాజీ ఉపసర్పంచ్, పిడింగొయ్యి

నోటీసులు జారీ చేశాం

కన్వర్షన్‌ఫీజు చెల్లించాలని శ్రీమహాలక్ష్మి మార్కెట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నోటీసులు జారీ చేశాం. కానీ రిజిస్టర్ పోస్టును వెనక్కి పంపించేశారు. ప్లానులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని ఆదేశాలు జారీ చేశాం. అయితే వారు స్పందించడం లేదు. నోటీసులను షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో అతికించి, విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళతాం.

– ఎం.శ్యాంసుందర్, పంచాయతీ కార్యదర్శి, పిడింగొయ్యి

చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతి ప్రదానం



చిత్రలేఖన ప్రదర్శనను తిలకిస్తున్న కమిషనర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం కల్చరల్ : భగీరథి ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరి గట్టున ఉన్న తాగ్యరాజ నారాయణదాస సేవాసమితిలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిత్రలేఖన ప్రదర్శనను కార్పొరేషన్ కమిషనర్ విజయ రామరాజు ఆదివారం సందర్శించారు. చిత్రకారుడు జోగి సన్యాసిరావుకు నిర్వాహకులు భగీరథి పురస్కారాన్ని అందచేసి సత్కరించారు. ఫౌండేషన్ నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. సమావేశానికి మద్దూరి శివానందకుమార్ అధ్యక్షత వహించారు. వ్యవస్థాపక కార్యదర్శి లక్ష్మి వందన సమర్పణ చేశారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలి



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న శివరామ సుబ్రహ్మణ్యం

దానవాయిపేట : మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ తోటివారిపై దయ, సేవాగుణం కలిగి ఉండాలని ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం స్థానిక పనస చెట్టు సెంటర్‌లో మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శివరామ సుబ్రహ్మణ్యం..మదర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జీవకారుణ్య సంఘంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొల్లిమళ్ల రఘు, కోటిబాబు, సన్నీ, రాజు, విజయ్ కుమార్, విజ్ఞాన్, మధు, రేబాక అబ్బులు, అజ్జరపు రమేష్ పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవ కమిటీలు సహకరించాలి

కోటగుమ్మం : గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నామని, అయితే జల, వాయు కాలుష్యాలు లేకుండా గణేశ్ ఉత్సవ కమిటీలు సహకరించాలని రాజమహేంద్రవరం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామ రాజు ఒక ప్రకటనలో కోరారు. గణేశ్ ఉత్సవాలను పురస్కరించుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయా గణేశ్ ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైకులకు ఎక్కువ సౌండ్ పెట్టరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా టెంట్లు వేయాలని సూచించారు. సెప్టెంబర్ 2, 3, 4 తేదీల్లో ఏఏ సెంటర్ల నుంచి ఉత్సవ కమిటీ నిమజ్జనానికి వస్తున్నాయో ముందుగా అధికారులకు తెలియజేయాలన్నారు. నిమజ్జనానికి పాత ఇసుక ర్యాంపు (మార్కండేయ స్వామి ఆలయం) వద్ద, నిమజ్జనం అనంతరం భక్తుల స్నానానికి పుష్కరాల రేవు వద్ద ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి రాజమహేంద్రవరం రూరల్ మండలంలో రామపాదాలరేవు వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో...

వైష్ణవ గణపతి దర్శనానికి భక్తుల బారులు



దర్శనానికి బారులు తీరిన భక్తులు



వైష్ణవ గణపతి

రాజమహేంద్రవరం కల్చరల్ : రాజమహేంద్రి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పుష్కరాలరేవు వద్ద రాగి కలశాలతో ఏర్పాటు చేసిన వైష్ణవ గణపతి దర్శనానికి భక్తులు ఆదివారం బారులు తీరారు. విగ్రహ తయారీలో ఉపయోగించిన కలశాలను నవరాత్ర ఉత్సవాలు ముగిశాక భక్తులకు వితరణ చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలు, వైఎస్సార్ సీపీ కేంద్రపాలక మండలి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కాకినాడలో షర్మిలారెడ్డి ఎన్నికల ప్రచారం

దానవాయిపేట : కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, జిల్లా అధికార ప్రతినిధి మేడపాటి షర్మిలా రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం జగన్నాథపురంలో ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేయనున్న నవరత్నాలు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

అలరించిన యామినీ కృష్ణ గాత్రం

రాజమహేంద్రవరం కల్చరల్ : నెలవారీ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే సంగీతలహరి ఆధ్వర్యంలో ఆదివారం దానవాయిపేట పాండురంగస్వామి ఆలయంలో జరిగిన శ్రీకాకుళానికి చెందిన యామినీకృష్ణ గాత్ర కచేరీ శ్రోతలను అలరించింది. ఉపద్రష్ట శ్రీహరి ప్రసాద్ వయొలిన్, మహదాసు ఏడుకొండలు మృదంగ సహకారాలు అందించారు. సంస్థ ప్రతినిధి మద్ది ఈశ్వర కుమార్ స్వాగత వచనాలు పలికారు.



కబ్జా చేసేందుకు యత్నించిన షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతం

కబ్జా యత్నాలకు.. కొండంత అండ

- కాకినాడలో సుమారు రూ.30 కోట్ల భూమిపై రియల్టర్ల కన్ను
- పోలీసుల దన్నుతో కబ్జాకు యత్నం
- మద్దతుగా నిలిచిన ప్రజాప్రతినిధి

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన ప్రజాప్రతినిధే కబ్జాలను ప్రోత్సహిస్తే.. కంచే చేను మేసిన చందంగా అధికార పార్టీ నేతలే కాసులకు కక్కుర్తిపడి ఆస్తులకు రక్షణ లేకుండా చేస్తే.. చివరకు పోలీసు వ్యవస్థ కూడా అధికార పార్టీకి సై అంటే.. ఆ బాధితులకు దిక్కెవ్వరు? జిల్లా కేంద్రం కాకినాడలో అనేక వర్గాలను తొలిచి వేస్తున్న ప్రశ్న ఇది. ఎక్కడైనా ఖరీదైన భూమి కనిపిస్తే చాలు టీడీపీ నేతల కన్నుపడడంతో ప్రశాంతతకు మారు పేరైన కాకినాడ వివాదాలకు కేంద్రబిందువు మారిపోతోంది. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన ఓ సంఘటనను కాకినాడ వాసులు ఇప్పటికీ మరిచిపోలేకపోతున్నారు.

– సాక్షి ప్రతినిధి, కాకినాడ

కబ్జాకు యత్నం

పట్టపగలే అధికార పార్టీ నేతల అండతో రూ.30 కోట్ల విలువైన భూమిపై కన్నేసిన ఓ కబ్జా దారుడు పొక్లెయిన్లు, గునపాలు, మంది మార్బలంతో వచ్చి కబ్జా చేసేందుకు చేసిన ప్రయత్నం తీవ్ర కలకలం సృష్టించింది. కాకినాడ మెయిన్ రోడ్డులోని జగన్నాథపురం వంతెన సమీపంలో సుమారు 1100 గజాల స్థలం ఉంది. రూ.30 కోట్ల విలువైన ఈ స్థలంలో వివిధ వ్యాపార సంస్థలు కొనసాగుతున్నాయి.

ఎప్పుడో రెండుమూడు దశాబ్దాల క్రితమే ఈ స్థలాన్ని కొనుగోలు చేసుకుని దుకాణాలు నిర్మించుకుని కొంతమంది వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇంతలో జె.నరసింహారావు అనే ఓ వ్యక్తి అకస్మాతుగా ఇక్కడికి వచ్చి ఆ స్థలం తనదనంటూ హంగామా చేశాడు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోయినా విజయవాడకు చెందిన ఇద్దరు రియల్టర్లను, ఓ 50 మంది రౌడీమూకలను తీసుకొొచ్చి అంతా చూస్తుండగానే ఆ స్థలం తనదంటూ పట్టపగలే దుకాణాలు ముందు భాగాన్ని పొక్లెయిన్లతో తొలగించే ప్రయత్నంతో వ్యాపారులు ఒక్కసారిగా విస్తుపోయారు. తొలుత టౌన్‌ప్లానింగ్ విభాగం ద్వారా డాక్యుమెంట్లు తేవాలంటూ ఒత్తిడి తెచ్చారు. కోనసీమ ప్రాంతానికి చెందిన ఓ యువనేతను ఇందులో పాత్రధారిగా చేర్చుకున్నారు. డాక్యుమెంట్‌లు చేతికొస్తే వాటితో ఏదోరకంగా ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నించారు. తమ్ముళ్ల కుట్రను పసిగట్టిన వ్యాపారులు డాక్యుమెంట్లు ఇచ్చేదిలేదని తెగేసి చెప్పారు. ఆ ప్రయత్నం విఫలం కావడంతో ఆ వ్యాపార సముదాయాన్ని అడ్డగోలుగా ఖాళీ చేయించేందుకు బహిరంగంగానే అప్పట్లో దౌర్జన్యకాండకు దిగారు.

కొంత భాగం ఇచ్చేందుకు ఒప్పందం...

సముదాయం నుంచి వ్యాపారులను ఖాళీ చేయించి మొత్తం స్థలాన్ని చదును చేసి వివాదం లేకుండా చేసే బాధ్యత ముఖ్యనేత తీసుకున్నారన్న ఆరోపణలు అప్పట్లో గట్టిగా వినిపించాయి. అలా ఖాళీ చేశాక 250 గజాల స్థలం మెయిన్‌రోడ్డు వైపు ఆ ముఖ్యనేతకు కట్టబెట్టాలన్న ఒప్పందంతో ఇలా బరితెగించారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యామ్నాయంగా కబ్జాదారులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాక మొదటి ఫ్లోర్ మొత్తం ఆయనకు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఇదిలా ఉంటే కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై ప్రస్తుతం అరెస్టు వారెంట్ కూడా ఉంది. ప్రశాంతంగా ఉన్న కాకినాడలో రౌడీ మూకల వీరవిహారాన్ని నగర ప్రజలు మరిచిపోలేకపోతున్నారు. ఇక్కడి కీలక ప్రజాప్రతినిధి అండతో జరిగిన కబ్జా యత్నం చూసి తమ ఆస్తులను ఎలా రక్షించుకోవాలో.. ఏదైనా హాని జరిగితే ఎవరికో చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని నగర వాసులు ఆందోళనతో ఉన్నారు.

ఏనాడో రిజిస్ట్రేషన్ అయింది...

మెయిన్ రోడ్డులోని మా స్థలంలో ఎన్నో ఏళ్లుగా వ్యాపారాలు సాగిస్తున్నాం. పక్కా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఆస్తి ఇది. ఈ విషయం స్థానికులందరికీ తెలుసు. ఎవరెవరో వచ్చి ఇది మాదంటూ హడావుడి చేస్తున్నారు. ఈ స్థలంలో 40 ఏళ్లుగా వ్యాపారాలు చేసుకుంటున్నాం.

– మాధవరపు శ్రీనివాస్, వ్యాపారి

1991లోనే కొనుగోలు చేశాం...



1991లోనే జయవరపు సీతాదేవి వద్ద కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నాం. దాదాపు పాతికేళ్లుగా ఇక్కడే ఉండి వ్యాపారాలు చేసుకుంటున్నాం. గత అక్టోబర్‌లో హఠాత్తుగా వచ్చి దౌర్జన్యానికి దిగారు. దిక్కుతోచని స్థితిలో పోలీసులను ఆశ్రయించాం.


– కేవీ నారాయణమూర్తి, వ్యాపారి

రౌడీమూకల దౌర్జన్యం..

మెయిన్ రోడ్లో పట్టపగలు ప్రజలందరూ చూస్తుండగా ఆ వ్యాపార సముదాయం తమ ఆస్తి అంటూ గునపాలు, ఇనుపరాడ్లతో కూల్చివేసేందుకు తెగబడ్డారు. ముఖ్యనేత కనుసన్నల్లో ఆయన సోదరుడి ఆదేశాలతో విజయవాడకు చెందిన ఇద్దరు రియల్టర్ల ఆధ్వర్యంలో సుమారు 50 మంది దౌర్జన్యంగా వ్యాపార సముదాయం తాళాలు, గోడలు పగలగొట్టి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. అయితే రక్షణ కల్పించాల్సిన పోలీసులు సైతం ప్రేక్షపాత్ర వహించారు. దీనిపై అక్కడి వ్యాపారులు మాధవరపు శ్రీనివాస్, పేరూరు వెంకటజగన్నాథరావు, అప్పన కామరాజు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రులు పక్కా రిజిస్ట్రేషన్‌తో కొనుగోలు చేసి అప్పగించిన వ్యాపార సముదాయంలో తమదంటూ ఎలా దౌర్జన్యం చేస్తారని ప్రశ్నించారు.

పర్యవేక్షణ కొరబడి..

భయంకరంగా ఉన్న క్లాస్‌రూమ్



పాఠశాల అంటే ఆహ్లాదకరమైన వాతావరణం.. పరిశుభ్రమైన తరగతి గదులు.. ఆటలాడుకునేందుకు మంచి క్రీడామైదానం ఉండాలి. కాకినాడ ఎంఎస్ఎన్ చారిటీస్ పాఠశాలలో సుమారు 400 మందికి పైగా విద్యార్థులున్నా వీరికి అక్కడ సరైన సౌకర్యాలు లేవు. కొన్ని నెలల క్రితం ఆ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండడంతో విద్యార్థులు నానాఅవస్థలు పడుతున్నారు. క్లాస్‌రూమ్‌లు, అసెంబ్లీ స్టేజ్ ప్రాంగణాలు స్టోర్ రూమ్‌లను తలపిస్తున్నాయి. సిమెంట్, చెత్త చెదారం మధ్యే విద్యార్థుల చదువులు సాగుతున్నాయి. స్కూల్ పరిసర ప్రాంతాలు సైతం పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతోపాటు పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పాఠశాల క్రీడాస్థలం నాచుపట్టి అధ్వానంగా మారింది. విద్యార్థుల బాత్‌రూమ్‌లు దుర్భరంగా దర్శనమిస్తున్నాయి. స్కూల్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యాదాత మల్లాడి సత్యలింగనాయకర్ ఆశయసాధనకు కృషి చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

- ఫొటోలు : నడిపూడి కిశోర్, సాక్షి, కాకినాడ



చెత్త పెరుగుపోవడంతో విద్యార్థులే ఊడ్చుకోవాల్సిన పరిస్థితి



స్కూల్ అభివృద్ధి పనులు నత్తనడకన సాగడంతో రాళ్లు, రప్పలతో ఆవరణ



క్లాస్‌రూమ్‌లో సిమెంట్ బస్తాల లోడు



తరగతి రూమ్‌లోనే సర్వే బాదులు



సగం బోర్డుపైనే పాఠాలు



అధ్వానంగా బాలికల మరుగుదొడ్లు

సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో శ్రీరామ్‌కు ఆలిండియా 37వ ర్యాంకు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం సిటీ) : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో మాస్టర్‌మైండ్‌కు చెందిన వై.శ్రీరామ్ ఆలిండియా 37వ ర్యాంకు సాధించినట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ దేవిరెడ్డి భవానీప్రసాద్ ఆదివారం తెలిపారు. శ్రీరామ్‌ను కళాశాలలో ఘనంగా సత్కరించామన్నారు. నిత్యనూతన బోధన పద్ధతులవల్లే విద్యార్థులు కామర్స్ కోర్సులైన సీఏ, సీఎంఏలలో జాతీయకోర్సుల్లో ఆలిండియా ర్యాంకులు సాధిస్తున్నారన్నారు.

సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఐపీఏఎస్ఎఫ్ సదస్సు

మధురపూడి : సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఇండియన్ ఫార్మా స్యూటికల్ స్టూడెంట్ ఫోరం(ఐపీఏఎస్ఎఫ్) జాతీయ సదస్సు నిర్వహించనున్నట్టు ఐపీఏ చైర్మన్ డాక్టర్ టీవీ నారాయణ తెలిపారు. ఆదివారం ఎయిర్‌పోర్టు సమీపంలోని వికాస్ ఫార్మసీ కాలేజీలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫార్మసీ విద్యారంగంలో మార్పులు, జాతీయస్థాయి గుర్తింపు తీసుకురావడానికే జాతీయ సదస్సు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. దీనికి ఐదువేల మంది విద్యార్థులతో పాటు, ఫార్మసీ రంగంలో నిష్ణాతులు హాజరవుతారన్నారు. దీనిలో శాస్త్రీయ పత్రాల ప్రసంగ పోటీలు, పేషంట్ కౌన్సెలింగ్, క్విజ్ కాంపిటేషన్ ఉంటాయన్నారు. పోటీల్లో విజేతలకు రూ.లక్ష నగదు బహుమతులుంటాయన్నారు. సమావేశంలో ఐపీఏఎస్ఎఫ్ వైస్ చైర్మన్ టి.భరత్ వికాశ్, వికాస్ కాలేజీ ప్రిన్సిపాల్ సుమలత పాల్గొన్నారు.

కాపులకు అలా.. రజకులకు ఇలా..



కుల సంఘాల సమావేశంలో బీసీ నేతలతో ఫొటోలు దిగుతున్న సీఎం చంద్రబాబు

- కులాల స్థాయి మార్పులో సీఎం రెండు నాల్కల ధోరణి
- ఆ విధివిధానాలు కేంద్రం చేతిలో అంటూ ప్రకటన
- రజక సంఘం నేతలకు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చిన చంద్రబాబు
- బీసీలకు నష్టం లేకుండా కాపులకు రిజర్వేషన్లని ఉద్ఘాటన

సాక్షి, కాకినాడ :

ఒకే వేదిక.. ఒకే సమయం.. ఒకే కేటగిరీలో ఉన్న పలు కులసంఘాల నేతలతో సమావేశం.. ఒకే అంశంపై రెండు రకాల మాటలు.. ఇదీ సీఎం చంద్రబాబు ఆదివారం బీసీ సంఘాల నేతలతో సమావేశమైనప్పుడు కులాల కేటగిరీలపై జరిగిన విచిత్ర వాదం. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో సీఎం చంద్రబాబు పలు కుల సంఘాల నేతలతో నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశమయ్యారు. బీసీ కులాల నేతలతో సమావేశమైన సమయంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కులాల వారీగా, మతాల వారీగా తాను చిచ్చు పెట్టనంటూనే రెండు నాల్కల ధోరణి బయటపెట్టారు. బీసీ కేటగిరీలోని రజక కులస్తులను ఎస్టీల్లో చేరుస్తామని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, టీడీపీ మెనిఫెస్టోలో కూడా పెట్టారంటూ రజక ఫెడరేషన్ చైర్మన్ సీఎం చంద్రబాబుకు గుర్తు చేశారు. ఈ సమయంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఒక కులంలో ఉన్న వారిని మరో కులం కేటగిరీలోకి మార్చే అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉందన్నారు. దీంతో రజక సంఘం నేతలు బిక్కమొహం వేశారు. తమను ఎక్కడికక్కడ రజక సంఘం నేతలు, రాజకీయ పార్టీల నేతలు నిలదీస్తున్నారని, దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరిన వారికి సీఎం ప్రసంగంతో గొంతు మూగబోయింది.

కాపులను మోసం చేస్తున్నారా..?

కులాల కేటగిరీ మార్చే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటే కాపులను బీసీల్లో చేరుస్తామని, అందుకు మంజునాథ కమిషన్ కూడా వేశామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి అది ఎలా సాధ్యమో అర్థం కాక బీసీ నేతలు బిక్కమొహం వేశారు. అదే సమావేశంలో, అదే నేతల సమక్షంలో కాపులకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు నష్టంలేకుండా చూస్తానని సీఎం పునరుద్ఘాటించారు. కాపులు, రజకులు రెండూ కూడా కులాలైనప్పుడు రజకులకు ఒకలా, కాపులకు మరోలా నిబంధనలు ఉండవు కదా? అంటూ బీసీ సంఘం నేతలు పలువురు చర్చించుకున్నారు. రజకులను ఎస్టీల్లో చేర్చే అధికారం కేంద్రానికి ఉన్నప్పుడు, కాపులను బీసీల్లో చేర్చే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వం చేతిలోనే ఉంటుంది కదా అంటూ మాట్లాడుకున్నారు.

కాపులపై విరిగిన లాఠీ



కిర్లంపూడి-రాజుపాలెం రోడ్డు మార్గంలో ముద్రగడ పాదయాత్రలో పాల్గొన్న వారిపై లాఠీచార్జి చేస్తున్న పోలీసులు

- ముద్రగడ పద్మనాభం పాదయాత్ర నేపథ్యంలో తీవ్ర ఆందోళనకు గురైన పోలీసులు

జగ్గంపేట :

ఉన్నతాధికారుల నుంచి వస్తున్న ఒత్తిడి నేపథ్యంలో భారీగా తరలివచ్చిన కాపులను పోలీసులు అడ్డగించే ప్రయత్నం చేశారు. కిర్లంపూడి నుంచి ముద్రగడ పాదయాత్ర రాజుపాలెం చేరుకోగానే ఆయన వెనుక జనం తరలి వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా పోలీసులు నిలబడి వాహనాలను నిలిపివేశారు. దీంతో శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రకు అడ్డంకులేంటి? అని పోలీసులను నిలదీసినా అనుమతి నివ్వలేదు. ఎస్పీ అక్కడే ఉండడంతో పోలీసులు ఆయన ఆదేశాలకనుగుణంగా ముద్రగడ పాదయాత్రలో పాల్గొనకుండా జనాన్ని కట్టడి చేశారు. ఈ ప్రయత్నంలో పలువురు కాపులు పోలీసులను ఎదురించి ముందుకొచ్చే ప్రయత్నం చేయడంతో లాఠీచార్జి చేశారు. పితాపురం మండలం గోపువాడకు చెందిన అమలకంటి దొరబాబు భుజంపైన కాజులూరుకు చెందిన సురేష్ మెడ, పొట్టపైన బలమైన గాయాలయ్యాయి. మరోవ్యక్తి తల, వీపుపై లాఠీ తగలడంతో రక్తస్రావమైంది. పోలీసుల తీరును కాపులు తీవ్రంగా ఆక్షేపించి మమ్మల్ని కొడతారా? అని నిలదీశారు. అయినా దురుసుగా ప్రవర్తించిన కొందరిని ఎస్పీ ఆదేశాలతో సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. కొందరిని అదుపులోకి తీసుకుని జీపు ఎక్కించేందుకు తరలించారు. ఈ విషయం పాదయాత్రలో ఉన్న ముద్రగడకు తెలియడంతో తమ జాతి వారిపై లాఠీ ఛార్జియా అంటూ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.



లాఠీచార్జిలో దెబ్బతిన్న సురేష్ (అంతరచిత్రం) వీపుపై అయిన గాయం



ఉత్తి పుణ్యాన కొట్టారంటూ పోలీసుల తీరును నిరసిస్తున్న దొరబాబు



తలపైన గాయాలైన యువకుడు

పాదయాత్రలో గాయపడిన జేఏసీ నాయకుడు ఏసుదాసు

జగ్గంపేట : ఊహించని విధంగా కిర్లంపూడికి కాపు ఉద్యమ మద్దతుదారులు చేరుకోవడంతో ఆదివారం ఉదయం విలేకరుల సమావేశం అనంతరం ముద్రగడ ఒక్కసారిగా పాదయాత్రకు పిలుపునివ్వడంతో ఆయన నివాసం లోపల శిబిరంలో ఉన్న కాపులు ఒక్కసారిగా తోపులాటతో పాదయాత్రకు బయలుదేరారు. ఈ క్రమంలో కాపు జేఏసీ నాయకుడు వాసిరెడ్డి యేసుదాసు పడిపోవడంతో ఆయన కాలుకి బలమైన గాయమైంది. వెంటనే ఆయనను కాకినాడ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం కిలోమీటరు వరకు పాదయాత్రగా చేరుకున్న ముద్రగడను పోలీసులు అడ్డగించడంతో తీవ్ర ఉద్రేకానికి గురైన కాపు నాయకులు జీవీ రమణ, గణేశుల రాంబాబు, రాపేటి పెద్దలు అస్వస్థతకు గురై కింద పడిపోయారు. వీరికి వైద్యులు సెలైన్ పెట్టి ప్రథమ చికిత్స చేశారు.



తీవ్ర అస్వస్థతకు గురై కింద పడిపోయిన కాపు నాయకులు జీవీ రమణ, గణేశుల రాంబాబు

బ్రాహ్మణులను అవమాన పరిచిన చంద్రబాబు

సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిన కాకినాడ డివిజన్ బ్రాహ్మణులు

కాకినాడ రూరల్ : కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజులు, బ్రాహ్మణులతో నిర్వహించిన సమావేశం రసాభాసగా మారింది. ఆదివారం అచ్చంపేట ఏడీబీ రోడ్డులోని లక్ష్మీపరిణయ ఫంక్షన్ హాలులో కాకినాడ డివిజన్‌కు చెందిన రాజులు, బ్రాహ్మణ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో ఎన్నికలు జరుగుతున్న కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ బ్రాహ్మణులను విస్మరించి, అమలాపురం, రాజమండ్రి తదితర ప్రాంతాల బ్రాహ్మణులకు పెద్దపీట వేయడం, సమావేశంలో పరిచయం చేయడంతో బ్రాహ్మణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మాట్లాడుతున్నప్పుడు పదేపదే అడ్డుతగిలి, కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లోని బ్రాహ్మణ ప్రతినిధులను కాదని, ఎక్కడెక్కడి నుంచో వచ్చిన బ్రాహ్మణులను సభకు పరిచయం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తమ అవసరం ఉంటుందేగాని తమను కాదని వేరే ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఎన్నికలతో సంబంధం ఏమి ఉంటుందని ప్రశ్నించారు. దీంతో సభ గందరగోళంగా మారడంతో కాకినాడ డివిజన్ పరిధిలోని బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చేశారు.

నాణేలమయం.. నయనమనోహరం..



తొమ్మిదిరకాల కాసులతో తొండమునేకదంతుడు

అమలాపురం టౌన్ : గణపతి నవ రాత్రులను పురస్కరించుకుని అమలాపురంలోని సర్వ మంగళ రామ లింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గల మోక్ష గణపతి ఆలయంలో 9 రకాల నాణేలతో, 9 అడుగుల నిడివితో లక్ష్మీ గణపతిని అలంకరించారు. స్థానిక ఎ న్టీఆర్ మార్గ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రముఖ నాణేల సేకరణ కర్త ఇవటూరి రవి సుబ్రహ్మణ్యం నాణేల గణపతిని తీర్చిదిద్దడానికి ఒక పైసా రాగి నాణేలు, ప ది పైసలు, 20 పైసలు, పావలాలు, అర్ధ రూ పాయి, రూపాయి, రూ.2, రూ.5, రూ.10 నాణేలను ఉపయోగించారు. 9 అడుగుల పొడవు, వె డల్పుతో చిత్ర లేఖన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గీసిన గణపతి రూపంలో నాణేలను అమర్చి అ లంకరించారు. అలంకరణకు మోటమర్రి లక్ష్మీ గ ణేష్, మల్లంపల్లి ఉమారాజ రాజేశ్వరి, ప్రణవ్, పుత్సా కృష్ణ కామేశ్వర్ సహకరించినట్లు సుబ్ర హ్మణ్యం తెలిపారు. ఈ నాణేల గణపతిని సోమ, మంగళ వారాల్లో కూడా భక్తుల సందర్శనార్థం ఉంచుతున్నట్లు చెప్పారు. ఈ నాణేల గణపతికి ఆలయ ఆనువంశిక చైర్మన్, రాష్ట్ర బ్రాహ్మణ సం ఘాల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యుడు మా చిరాజు రవికుమార్, విశ్రాంత ఉపాధ్యాయుడు, రచయిత చక్కా సత్యనారాయణమూర్తి పూజలు చేశారు. సుబ్రహ్మణ్యాన్ని అభినందించారు.

తూర్పుగోదావరి | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి


రాజానగరం తూర్పుగానుగూడెం జాతీయ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్


పి.గన్నవరం శివారు బోడపాటివారి పాలెంలో రాస్తారోకో చేస్తున్న కాపు సామాజిక వర్గీయులు


తూర్పుగానుగూడెంలో రాస్తారోకో చేస్తున్న కాపు జేఏసీ నేతలతో పోలీసుల మంతనాలు

కదంతొక్కిన కాపులు


కిర్లంపూడిలో ఇంటి నుంచి పాదయాత్రలో భారీ జన సమూహం నడుమ ముద్రగడ పాదయాత్ర

ఎట్టకేలకు అడుగుపడింది. ఆ అడుగును మరికొన్ని అడుగులు అనుసరించాయి. అడ్డంకులు సృష్టించినా అధిగమిస్తూనే కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఎట్టకేలకు పాదయాత్రకు తొలి అడుగు వేశారు. ఆదివారం వందలాది మంది కాపులు వెంటరాగా.. ముద్రగడ కిర్లంపూడిలోని తన స్వగృహం నుంచి పాదయాత్ర చేపట్టారు. అయితే పోలీసులు అప్రమత్తం కావడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ముద్రగడతో పాటు కాపు జేఏసీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో కాపులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ముద్రగడను అరెస్టు చేసి తరలిస్తున వాహనాన్ని కదలనీయకుండా అడ్డుకోవడం వంటి సంఘటనలతో కిర్లంపూడి మండలం రణరంగంగా మారింది. మరోవైపు ముద్రగడ తన పాదయాత్రనైనా కొనసాగించాలని, లేకపోతే అరెస్టు చేసి జైలుకు పంపాలని ఆయన పోలీసులను కోరారు. - జగ్గంపేట


భారీ బందోబస్తు మధ్య ముద్రగడ, కాపు జేఏసీ నేతలను తరలిస్తున్న పోలీసులు


కిర్లంపూడి వెళ్లకుండా రహదారి నిర్బంధం


ముద్రగడ పాదయాత్ర వద్ద ఎస్పీ విశాల్ గున్నీ

పోలీసులకు తప్పని ఉద్యమ సెగ


కిర్లంపూడిలో ఎస్పీ విశాల్ గున్నీ, ఇతర పోలీసు అధికారులు

జగ్గంపేట : ముద్రగడ పాదయాత్ర నేపథ్యంలో కిర్లంపూడి–రాజుపాలెం రోడ్డులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముద్రగడను కిలోమీటరు పాదయాత్ర తరువాత పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఓఎస్డీ రవిశంకర్‌రెడ్డి ముద్రగడతో మాట్లాడే ప్రయత్నం చేయగా కాపు ఉద్యమనేతలు ఆయనను గెంటివేశారు. అలాగే ఏలూరు రేంజీ డీఐజీ రామకృష్ణకు ఉద్యమ సెగ తగిలింది. ఆయనను కొందరు కాపు ఉద్యమకారులు నెట్టివేయడంతో కింద పడిపోయారు. కిర్లంపూడి ఎస్సై ఎ.బాలాజీ దురుసుగా ప్రవర్తించడంతో ఆయనపైనా ముద్రగడ అనుచరులు తిరుగుబాటు ప్రకటించి నిలదీయడంతో గత్యంతరం లేక పక్కకు పోయే పరిస్థితులు తలెత్తింది. అలాగే ఎస్పీ విశాల్‌గున్నీ ముద్రగడతో మాట్లాడే ప్రయత్నం చేసినా ముద్రగడ ఆయన మాటలను పట్టించుకోలేదు.


కాపు జేఏసీ నాయకులతో మాట్లాడుతున ఓఎస్‌డీ శివశంకర్


ఎడ్ల బళ్లపై కిర్లంపూడి తరలివస్తున్న కాపులు


వేలంక నుంచి భారీగా తరలి వస్తున్న మహిళలు, కాపులు


పాదయాత్రలో పాల్గొన్న కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం


ముద్రగడ అరెస్టును నిరసిస్తూ మహిళల ఆందోళన





రోడ్ షోగా వస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న జననేత జగన్‌మోహన్‌రెడ్డి

భారీ జెండాలతో యువకుల సందడి





అన్నమ్మఘాటీ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభకు విచ్చేసిన అశేష జనవాహిని

జగనోత్సాహం..

- సాగరతీరంలో ఉప్పొంగిన జనాభిమానం..
- జననేతకు నీరాజనాలు పలికిన కాకినాడ జనం

జనాభిమానం ఉప్పొంగింది. సాగరతీరంలో జన కెరటం ఎగసిపడింది. తరలివచ్చిన అశేషజనంతో నగర వీధులు పులకించిపోయాయి. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం తమ అభ్యర్థుల తరఫున ప్రచారానికి విచ్చేసిన జననేత, వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంతో కదంతొక్కాయి. అడుగడుగునా ప్రజలు కేరింతలు కొడుతూ అభిమాన నేతకు నీరాజనాలు పలికారు. కాకినాడలో అడుగుపెట్టిన దగ్గర నుంచి తిరిగి వెళ్లే వరకు ఆయన వెన్నంటే నడుస్తూ జేజేలు పలికారు. ప్రత్యర్థులకు గుబులు పుట్టేలా హర్షధ్వానాలు పలికారు. 29న ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో జగన్ పర్యటన ఊహించినదాని కన్నా విజయవంతం కావడం పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలను నింపింది.



జగన్ రాక కోసం కాకినాడ డెయిరీ ఫాం సెంటర్‌లో మహిళల ఎదురుచూపులు



ఓ అవ్వతో మాట్లాడుతున్న జగన్



ఓటర్లకు ఫ్యాన్ గుర్తును చూపిస్తున్న వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి



డప్పు వాయిద్యాలతో అభిమానులు



కాకినాడ అన్నమ్మఘాటీ సెంటర్‌లో జగన్ ప్రసంగాన్ని వింటున్న అభిమానులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జగన్



మహిళతో మాటామంతీ



డెయిరీ ఫాం సెంటర్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు కన్నబాబు



అభిమానుల కేరింతలు



జగన్ మాస్క్‌ను ధరించిన యువతి



నగరవాసులతో సినీనటుడు విజయచందర్



మహిళలను ఆశీర్వదిస్తూ..

సత్యసాయి సూక్తులు ఆచరిస్తే జీవితం చరితార్థం

- పుట్టపర్తి ప్రశాంతి నిలయం సేవాదళ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ సుబ్బారావు
- జిల్లాస్థాయి పదాధికారుల పునశ్చరణ సమీక్ష



సుబ్బారావు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ) : శ్రీసత్యసాయి సమాజం సూక్తులను ఆచరించి జీవితాలను చరితార్థం చేసుకోవాలని పుట్టపర్తి ప్రశాంతి నిలయం సేవాదళ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వి.సుబ్బారావు సూచించారు. శ్రీసత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షుడు బిక్కిన సీతారాంబాబు అధ్యక్షతన జిల్లా పదాధికారుల పునశ్చరణ సమీక్షా సమావేశం స్థానిక రామారావుపేటలో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్బారావు ప్రసంగిస్తూ గ్రామ సేవలతోబాటు ప్రశాంతి నిలయ సేవలకు పదాధికారులకు శిక్షణ ఇచ్చి సేవాదళ్‌ను పంపాలన్నారు. రామసేవ కన్నా గ్రామసేవయే మిన్నయని బోధించి, తాను ఆచరించిన బాబా అమృత వాక్కులను ఆచరణలో పెట్టేందుకు నిరంతరం సాధన చేయాలని రాష్ట్ర మహిళా సేవాదళ్ కో ఆర్డినేటర్ కిరణ్మయి కోరారు. సత్యసాయి సూచించిన నవసూత్ర నియమావళిని చిత్తశుద్ధితో ఆచరించి పలువురికి మార్గదర్శకులు కావాలని ఆధ్యాత్మిక విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎన్.ఉషారాణి, సహాయ కోఆర్డినేటర్ పడాల ప్రసాద్, సత్యనారాయణ సూచించారు. నవంబర్‌లో బాబా 92వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 92 స్వీయ పరివర్తన నియమావళిలో తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి జిల్లా అధ్యక్షుడు సీతారాంబాబు వివరించారు. కరపత్రాలను, క్యాలెండర్లను విడుదల చేసి పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాలలో విశిష్టసేవలు అందించి పుట్టపర్తిలో జీవన సాఫల్య పురస్కారం అందుకున్న దిల్లీబాబును సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యావిభాగ, బాలవికాస్ ఇన్‌చార్జి పద్మజ, జిల్లా బాలవికాస్ ఇన్‌చార్జి శ్యామల, జిల్లా సేవాదళ్ ఇన్‌చార్జి అడబాల వెంకటేశ్వరరావు (కొండబాబు), రాజమహేంద్రవరం శ్రీసత్యసాయి గురుకులం కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్, జిల్లా జోనల్ ఇన్‌చార్జి ఎం.పర్వతవర్ధనరావు, కొత్తప్రసాద్, రావిపాటి నారాయణరావు, తుమ్మలపల్లి జోగేంద్రనాథ్, జిల్లా యూత్ లీడర్లు సత్యవీర్, సురేఖ, విపత్తుల రక్షణ విభాగ ఇన్‌చార్జి బుల్లబ్బాయి, ఆధ్యాత్మిక విభాగం ఇన్‌చార్జి కస్తూరి భాస్కర ప్రసాద్, జగ్గన్నపేట డాక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో తూర్పుగోదావరి హవా..

ఫైనల్స్‌కు చేరుకున్న జట్లు



ఫైనల్స్‌కు చేరడంలో కీలకపాత్ర పోషించిన తూర్పు గోల్‌కీపర్ శారదకు అభినందనలు

శృంగవరపుకోట రూరల్ : విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహిస్తోన్న 28వ రీజినల్ స్థాయి హ్యాండ్‌బాల్ మీట్-2017 పోటీల్లో తూర్పుగోదావరి జిల్లా క్లస్టర్ జట్లు హవా కనబరిచాయి. అండర్-14 బాలుర, అండర్-17 బాలబాలికలు, అండర్-19 బాలుర విభాగాల్లో తూర్పుగోదావరి జట్లు తుది పోరుకు చేరుకున్నాయి. ఆదివారం నిర్వహించిన సెమీఫైనల్స్ బాలికల విభాగం అండర్-14లో కొప్పల్ క్లస్టర్ జట్టు, కాలికట్‌పై 7-6 పాయింట్లతో, అండర్-17లో జిల్లా క్లస్టర్ జట్టు, ఉత్తర కెనడాపై 3-2 పాయింట్లతో, అండర్-19లో ఎర్నాకులం జట్టు, ఉత్తర కెనడాపై 9-2 స్కోర్‌తో విజయాన్ని సాధించి ఫైనల్స్‌కు చేరాయి.

సెమీఫైనల్‌కు చేరిన జట్లు

ఉత్సాహంగా నవోదయ షటిల్ పోటీలు

ఒంగోలు: స్థానిక జవహర్ నవోదయలో నిర్వహిస్తోన్న షటిల్ బ్యాడ్మింటన్ రీజినల్ స్థాయి పోటీల్లో రెండో రోజు సెమీఫైనల్‌కు పలు జట్లు చేరాయి. ఈ పోటీలను జవహర్ నవోదయ కృష్ణా ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. పలువురు జేఎన్‌వీ ఫిజికల్ డైరెక్టర్లతోపాటు స్థానికంగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులు కూడా సహకారం అందిస్తున్నారు. క్రీడాకారుల మధ్య పోటీలు కూడా ఉత్సాహంగా సాగుతుండడంతో ప్రేక్షకుల మద్దతు కూడా తోడై ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. సోమవారం సెమీఫైనల్ పోటీలతో పాటు ఫైనల్ పోటీలు కూడా ముగించనున్నారు.

సెమీఫైనల్స్‌కు చేరిన జట్ల వివరాలు :

అండర్-14 బాలుర సింగిల్స్ విభాగం: నార్త్ కెనరా (పీఎస్ ప్రథమ్), తూర్పుగోదావరి (కె.రాము).

అండర్-14 బాలికల సింగిల్స్ విభాగం: తూర్పుగోదావరి (జి.కావ్యశ్రీ), హసన్ (పర్వేజ్).

అండర్-17 బాలుర సింగిల్స్ విభాగం: తూర్పుగోదావరి (బి.మన్నేంద్రస్వామి), కరైకల్ (సూర్యప్రకాష్).

అండర్-17 బాలికల సింగిల్స్ విభాగం: ఎర్నాకుళం (మెర్విన్ జిన్నా), నార్త్ కెనరా (అనన్య కేఎస్).

అండర్-19 బాలుర సింగిల్స్ విభాగం: కరైకల్ (ఎన్.ఎజ్రా), తూర్పుగోదావరి (అజితకుమార్).

అండర్-19 బాలికల సింగిల్స్ విభాగం: మెదక్ (పద్మావతి), నార్త్ కెనరా (రమ్యా ఎస్).

అండర్-14 బాలుర డబుల్స్ విభాగం: మెదక్ (జి.పరమ్ అండ్ ప్రజయ్), హసన్ (రక్షిత్ గౌడ్, భరతేశ్వర్).

అండర్-14 బాలికల డబుల్స్ విభాగం: మెదక్ (జె.ఇందు, ఐ.సౌమ్య), హసన్ (జి.వైష్ణవి, ఎస్కే శ్రేయ).

జగన్ హైదరాబాద్ తిరుగు పయనం

మధురపూడి (రాజానగరం) : అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం అనంతరం ఆదివారం సాయంత్రం 6.20 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయలుదేరారు. ఆయనకు వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఆ పార్టీ కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ కోఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర చిన్ని, సీతాగరం మండల కన్వీనర్ డాక్టర్ బాబు, నాయకులు నిడిగట్ల బాబ్జీ, యువజన నాయకులు మద్దాల అను, పళ్ల చిన్న, వల్లభశెట్టి వెంకీ తదితరులు వీడ్కోలు పలికారు.

మధర్ థెరిసాకు నివాళులు

ఎయిర్‌పోర్టులో జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మధర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.

అక్రమంగా మేకల తరలింపు

కూనవరం (రంపచోడవరం) : మేకలను దొంగతనంగా ఆటోలో తరలిస్తున్న ముఠాను అడ్డుకున్న సంఘటన మండల పరిధిలోని సీతారాంపురం, నర్సింహాపురం మార్గం మధ్యలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం భగవాన్‌పురం గ్రామానికి చెందిన శెట్టి వెంకటేశ్వరరావుకు చెందిన రెండు మేకలను, సీతారాంపురం గ్రామానికి చెందిన గిరిజనులకు చెందిన మూడు మేకలను గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలో తరలిస్తుండగా విషయం తెలుసుకున్న సీతారాంపురం గ్రామస్తులు ఆటోను వెంబడించి చింతూరు మండలం నర్సింహాపురం సమీపంలో పట్టుకున్నట్లు తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి మేకల ఆటోతో సహా వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు బాధితులు తెలిపారు.

పోలవరం నిర్వాసితులను ఆదుకోవాలి

- ప్రతి కుటుంబానికీ మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలి
- అఖిలపక్ష సమావేశంలో నాయకుల డిమాండ్

నెల్లిపాక (రంపచోడవరం): పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఆదుకుని న్యాయం చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఎటపాక మండలంలోని నెల్లిపాకలో ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో నాయకులు కందుకూరి మంగరాజు, బొల్లా నరసింహారావు మాట్లాడారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సాధనకు నిర్వాసితులంతా ఏకతాటిపై పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ముంపు మండలాల్లో మాదిరిగా ఇక్కడి నాలుగు మండలాల్లోని నిర్వాసితులకూ ఒకే విధమైన ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018 నాటికి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇక్కడి ముంపు గ్రామాలపై స్పష్టత ఇవ్వటం లేదన్నారు. నిర్వాసితులందరికీ ప్యాకేజీ, పునరావాసం కల్పించిన తరువాతే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీరుతో నాలుగు మండలాల్లోని నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారని వారు అన్నారు. కొత్త చట్టప్రకారం భూములకు నష్టపరిహారం, ప్రతి కుటుంబానికీ రూ.10 లక్షల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని కోరారు. ముంపు నీరు వచ్చేంత వరకూ తమ భూములను తామే సేద్యం చేసుకునేలా అవకాశం కల్పించాలని, రైతుల పంట రుణాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీపీవీడు సర్పంచ్ సుకో నాయక్, ఎంపీటీసీ సభ్యుడు దుద్దుకూరి సింహాద్రి, పూసం రాఘవయ్య, కరి చినశ్రీను, గంగుల నర్సింహారావు, వల్లభనేని విష్ణు, నాగరాజు, పాపారావు, కంటె రాజు, ములిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ గృహకల్ప నివాస గృహాల మధ్య సంచరిస్తున్న పందులు

• స్మార్ట్ కాదు డర్టీయే

మురికివాడలే



కాకినాడ దుమ్ములపేటలో ఇళ్ల మధ్యలో మురుగు నీరు

కాకినాడ నగరంలో మురికి వాడలు : 101
నివసించే జనాభా : 57 వేల మందిగా అంచనా
ప్రధానంగా ఉన్న మురికివాడలు : సాంబమూర్తినగర్, డెయిరీ ఫారం సెంటరు, దుమ్ములపేట, పర్లోవపేట, లక్ష్మీనారాయణపురం, రేచర్లపేట, అయోధ్యనగర్, గుడారిగుంట, జగన్నాథపురంలోని ఎన్టీఆర్‌నగర్, ఏటిమొగ, ఘాటీ
మురికివాడలున్న ప్రధాన డివిజన్లు : 8,6,7,12, 14,15, 19, 20, 23, 24, 25, 30, 37, 48.

కాకినాడ :

పేరుకు స్మార్ట్ సిటీ. రూ.కోట్ల వ్యయంతో అభివృద్ధితో ముంచెత్తుతామని పాలకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఒకటా.. రెండా .. ఏకంగా రూ.1,900 కోట్ల నిధులు వచ్చి పడతాయని ఊదరగొట్టారు. ఇక తమ మురికివాడలు అద్దాల మేడలైపోతాయని పేదలు ఎంతో ఆశపడ్డారు. కాని ఇప్పటివరకూ కేవలం రూ.350 కోట్లు విడుదల చేశారు. వాటిలో రూ. ఐదు కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. అది కూడా మెయిన్ రోడ్డు, కాస్తో కూస్తో అభివృద్ధి చెందిన వార్డులకే పరిమితం చేశారు తప్ప మురికివాడల వైపు కన్నెత్తైనా చూడలేదన్నది స్థానికుల ఆరోపణ. దీంతో మురికివాడలు ఇప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయాయి. సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. నగర పరిధిలోని ప్రధాన మురికివాడలను పరిశీలిస్తే సమస్యలు అన్నీ ఇన్నీ కావు.

ఆ మురికివాడలు డంపింగ్ యార్డులు

* నగరంలోని 10, 11 డివిజన్లలో మురుగునీటి డ్రైన్ల నుంచి నీరు దిగడం లేదు. 9వ వార్డు డెయిరీఫారం సెంటర్లో రోడ్లపక్కనే చెత్త వేస్తున్నారు. ఈ డివిజన్ పరిధిలో ఉన్న రాజీవ్ గృహ కల్ప ప్రాంతం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. మురుగునీరు దిగేందుకు ఏర్పాటు చేసిన గొట్టాలు దెబ్బతినడంతో ఇళ్ల మధ్యనే మురుగు ఉండిపోతోంది. పదుల సంఖ్యలో పందులు సంచరిస్తున్నాయి. తాగు నీటి సమస్య ఎక్కువగా ఉంది. అరకొరగా వచ్చే తాగునీటి కోసం జనం పడిగాపులు పడాల్సి వస్తోంది.

* నగర పరిధిలోని 14,15వ డివిజన్‌లలోని ఏటిమొగలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఇళ్ల మధ్యనే నీళ్లు నిలిచిపోతున్నాయి. ఈ ప్రాంతంలో వర్షాలు వస్తే ఇళ్లు నీట మునిగిపోతాయి. ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. బహిరంగ మలవిసర్జన జరుగుతోంది.

* 20వ డివిజన్‌లోని ముత్తానగరం పోర్టు కాలనీ, మహాలక్ష్మి నగర్‌లలో సైతం డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉంది. ముంపు నీరు దిగడం లేదు.

* 9వ డివిజన్‌లోని గొడారిగుంట, లక్ష్మీనగర్, దుర్గానగర్‌లలో స్లమ్ ప్రాంతాల్లో నుంచి మురుగునీరు దిగడం లేదు. దీంతో ఇవి కాలనీలోని ఖాళీ స్థలాల్లోకి ప్రవహించి దుర్గంధాన్ని వ్యాపిస్తున్నాయి.

* 16వ డివిజన్ పరిధిలోని రెవెన్యూ కాలనీని ఆనుకుని ఉన్న మురికివాడలో వర్షం వస్తే స్థానికులు పడే కష్టాలు అన్నీఇన్నీ కావు. వర్షం నీరు, మురుగునీరు ఇళ్ల మధ్య చేరి పేదలు ఇబ్బందులు పడుతున్నారు.

మురికి కూపాలుగా మారిన మురికివాడల్లో నివసిస్తున్న వారు తరచూ రోగాలబారిన పడుతున్నారు. దోమల ఉత్పత్తి కేంద్రాలుగా ఇవి మారడంతో డయేరియా, డెంగీ వంటి రోగాలు ప్రబలుతున్నాయి. ఇక్కడ పార్కులు, రహదారులు, మురికి కాలువల ఆధునికీకరణ అనేది ప్రతిపాదనలకే పరిమితమవుతోందని స్థానికులు వాపోతున్నారు.

చెత్త తీయడం లేదు



శివారుల్లోని మా ప్రాంతాల్లో చెత్త తొలగించడం లేదు. ఎక్కడిదక్కడే ఉంచేస్తున్నారు. చాలా మంది రోగాల బారిన పడుతున్నారు. డ్రైన్లలో మట్టి గుర్తొచ్చినప్పుడు తీస్తున్నారు.

– కె.మంగ, 33వ డివిజన్

ఎవరు పట్టించుకుంటున్నారు



మా ప్రాంతం ఎన్ని సమస్యలున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. రోడ్లు బాగోలేదు. డ్రైన్ల నుంచి నీరు దిగదు. లో వోల్టేజ్‌తో వీధి దీపాలు వెలగవు. మా మురికి వాడంటే అందరికీ చులకనే.

– బొక్కా వెంకట లక్ష్మి, 32వ వార్డు

పలువురు చనిపోతున్నారు



ఎంతోకాలంగా మురుగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారే లేరు. మురుగు వల్ల దీర్ఘకాలిక వ్యాధులు సోకి అనేక మంది చనిపోతున్నారు.

– దడాల లక్ష్మణరావు, పోస్టల్ కాలనీ, 7వ డివిజన్

మా సమస్యలు పరిష్కరించేవారు లేరు



ఇప్పుడు అందరూ వస్తున్నారు. అన్నీ చేసేస్తామంటున్నారు. ఓట్లు వేసిన తరువాత మమ్మల్ని పట్టించుకునే వారు లేరు. మా సమస్యలు పరిష్కరించే వారు లేరు.

– బి.పద్మ, శ్రీరామనగర్, 46వ డివిజన్

ఇండోఫిల్ వారి నూతన పురుగు మందు ఆవిష్కరణ



ఇంప్రెషన్ పురుగు మందును ఆవిష్కరిస్తున్న ఇండోఫిల్ సంస్థ అధికారులు

తాడితోట (రాజమహేంద్రవరం సిటీ) ఇంప్రెషన్ పురుగు మందు వాడితే వరి పైరుకు తెగుళ్ల నుంచి మూడంచెల రక్షణ లభిస్తుందని ఇండోఫిల్ సంస్థ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల సీనియర్ జనరల్ మేనేజర్ టి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. భారతీయ బహుళజాతి సంస్థ ఇండోఫిల్ ఇండస్ట్రీస్ రూపొందించిన ఇంప్రెషన్ నూతన పురుగు మందును ఆదివారం రాజమహేంద్రవరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1962లో స్థాపించబడిన ఇండోఫిల్ ఇండస్ట్రీ లిమిటెడ్ సంస్థ పంటల రక్షణ ఉత్పత్తులను తయారు చేస్తూ అనేక దేశాలకు ఎగుమతి చేస్తోందన్నారు. ఆ సంస్థ రీజనల్ సేల్స్ మేనేజర్ ఎ.అంజిరెడ్డి మాట్లాడుతూ ఎజోల్, ట్రైజోల్ అనే రసాయనాల కలయికతో రూపొందించిన ఇంప్రెషన్ పురుగు మందు వరి రైతులకు మూడు రకాల ప్రయోజనాలు కలగజేస్తుందన్నారు. వరి పైరులో పొడ, (మాగుడు), అగ్గి తెగుళ్లను ఒకేసారి అరికడుతుందన్నారు. ప్రొడక్ట్ మేనేజర్ రాధేశ్యామ్ తన ప్రసంగంలో ఈ పురుగు మందు రాకతో తమ కంపెనీ ఉత్పత్తుల శ్రేణి మరింత బలపడిందన్నారు. కార్యక్రమంలో మరో ప్రొడక్ట్ మేనేజర్ జి.పెంచల్‌రాజు ,అసిస్టెంట్ రీజనల్ సేల్స్ మేనేజర్ కె. సుధాకరరెడ్డి, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ వై.శ్రీకర్‌రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

ఏసుదాసును పరామర్శించిన కన్నబాబు



ఏసుదాసును పరామర్శిస్తున్న కన్నబాబు, అత్తిలి తదితరులు

కాకినాడ రూరల్ : కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్ర సందర్భంగా ఆదివారం పోలీసుల తోపులాటలో గాయపడి కాకినాడలో చికిత్స పొందుతున్న రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసును వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి మిండగుదిటి మోహన్ పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి సీతారామస్వామి పరామర్శించారు. పోలీసులకు, కాపు ప్రతినిధులకు మధ్య జరిగిన వాగ్వాద సమయంలో జరిగిన తోపులాటలో దాసు కాలికి గాయమైంది. దాసును పరామర్శించిన వారిలో ఒకటో డివిజన్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వాసిరెడ్డి సూరిబాబు, పార్టీ నాయకులు పుల్లా కోటేశ్వరరావు, రొక్కాల గణేష్, బసవా ప్రభాకరరావు, మాజీ సర్పంచ్ కోమలి సత్యనారాయణ, కర్రి చక్రధరరావు, నక్కా సత్తిబాబు ఉన్నారు.

పాత పెన్షన్ విధానం కోసం ఐక్య పోరాటం



మిలియన్ మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కాకినాడ సిటీ : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామని ఏపీ ఎన్‌జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు పేర్కొన్నారు. ఏపీ ఎన్‌జీవో సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ఎన్‌జీవో హోమ్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్ పోస్టర్‌లను ఎన్‌జీవో సంఘ నాయకులు ఆవిష్కరించారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అశోక్‌బాబు మాట్లాడుతూ మిలియన్ మార్చ్‌ను ఉద్యోగులు జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ఏపీఎన్‌జీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి కృపావరం, జిల్లా అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం, కార్యదర్శి మహ్మద్ జియాఉద్దీన్, నాయకులు యండమూరి శ్రీనివాస్, డి.శ్రీదేవి, మహిళా విభాగ చైర్‌పర్సన్ ఎన్.రాజేశ్వరి, కన్వీనర్ వై.పద్మమీనాక్షి పాల్గొన్నారు.

ఏఎన్‌ఎల్ స్థానంలో ఆర్టీసీ పార్సిల్ కౌంటర్

కాకినాడ సిటీ : ఆర్టీసీలో ఇప్పటివరకూ కొనసాగిన ఏఎన్ఎల్ కొరియర్ సర్వీసును పూర్తిగా తొలగించి ఆ స్థానంలో ఆర్టీసీ పార్సిల్ సర్వీసును ప్రవేశపెట్టింది. ఈ మేరకు కాకినాడ డిపో ఆవరణలో ఏఎన్ఎల్ స్థానంలో ఆర్టీసీ పార్సిల్ కౌంటర్‌ను ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సి.రవికుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ పార్సిల్ సర్వీసు అతితక్కువ ఖర్చుతో లగేజీని సురక్షితంగా, నిర్ణీత వ్యవధిలో గమ్యస్థానానికి చేరుస్తుందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ పి.భాస్కరరావు, కమర్షియల్ మేనేజర్ ఆకుల గోపి పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.88,960 విరాళాలు

సఖినేటిపల్లి (పి.గన్నవరం) : అంతర్వేది గ్రామంలో కొలువైన శ్రీలక్ష్మీ నృసింహస్వామివారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు ఆదివారం రూ.88,960 విరాళాలుగా అందజేసినట్టు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు. ఆదివారం 1452 మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారని, స్వామివారి దర్శనం టికెట్ల విక్రయం ద్వారా రూ.61,675 ఆదాయం సమకూరిందని వివరించారు.

మీ కోసం

శానిటరీ సూపర్‌వైజర్లు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం) : రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ పరిధిలో పారిశుద్ధ్య సమస్యలు ఉంటే సంబంధిత డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఫోన్ చేయాలని కమిషనర్ విజయరామరాజు తెలిపారు. డివిజన్ల వారిగా శానిటరీ సూపర్ వైజర్ల ఫోన్ నంబర్లు..

డివిజన్లు	శానిటరీ సూపర్‌వైజరు	ఫోన్‌నెంబరు
40,41	బి.జయప్రకాష్	99634 73994
42,45,46	ఎం.తులసిదాస్	87902 22990
43,44,47	బి.స్వంతనరావు	99634 73992
48,49	వి.రామారావు	98499 08332
1,50	ఎంకె.నంబూద్రిపడ్	98499 08341
2,3,4	కె.పెరుమాళ్ళరాజు	98499 08329
9,10	ఎ.సత్యనారాయణ	98499 08327
11	సయ్యద్ ఖాసీం	98499 08334
12,13	ఎం.వరసింహాచలం	95151 11476
14,15,16,6,31	పిఎల్.గణపతికుమార్	87902 22991
17,18,19	కెఎల్ఎస్.ప్రసాద్	96764 17111
20,27	కెఆర్ఎల్.రెడ్డి	98499 08328
5,7	కె.రజనీదేవి	87902 22992
8	ఇంటి శ్రీనివాస్	98666 50744
32,33,35	కె.మణిరాజు	98499 08343
34	పి.దుర్గాశ్రీనివాస్	99634 73993
36,39	ఏఎం.సత్యనారాయణ	98499 08342
37,38	తెహారాబేగం	99499 00877
21	డి.రమేష్‌కుమార్	98499 08333
22,23	కె.అన్నవరం	90593 71892
24,29,30	బెల్లకీస్‌భాను	99499 00677
25,26,28	అల్లందుర్గాప్రసాద్	96180 15565
సిల్టుటీమ్	ఓ.ధనరాజు	96033 33881
వెహికల్‌ఇన్‌చార్జి	బుడ్డా శ్రీనివాసరావు	94406 75002

నేడు సుమద్యుతి గాత్ర కచేరీ

రాజమహేంద్రవరం కల్చరల్ : విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో సోమవారం సాయంత్రం 4 గంటలకు హేమశ్రీ సుమద్యుతి గాత్ర కచేరీ జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్‌వీ ప్రసన్నకుమారి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పాఠశాల నెలనెలా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జరిగే ఈ సభలో హైదరాబాద్ అన్నమాచార్య సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ శిష్టాల వెంకట రమణమూర్తిని సత్కరిస్తామన్నారు. సాహిత్య అభిమానులు తరలి రావాలని ఆయన కోరారు.

సాక్షి.. సినిమా



అశోక :	అర్జున రెడ్డి
నాగదేవి :	విఐపి-2
కుమారి :	ఫిదా
అనుశ్రీ సినిమాస్ :	లై
గీతాఅప్సర:	జయ జానకి నాయక
శ్రీశివజ్యోతి :	జయ జానకి నాయక
రాజా :	వివేకం
రంభ :	ఆనందబ్రహ్మో
మేనక :	ఆన్‌బెల్‌క్రియేషన్
స్వామి :	వివేకం
శ్యామల :	నేనే రాజు నేనే మంత్రి
ఊర్వశి :	వివేకం
సూర్య :	అర్జున రెడ్డి
సూర్యమినీ :	జంటిల్‌మేన్

ధవళేశ్వరం

మురళీకృష్ణ :	అర్జున రెడ్డి

నామవరం

వీఎస్ మహల్ :	జయ జానకి నాయక

కడియం

విజయ :	జయ జానకి నాయక
వెంకటసూర్య:	వివేకం

ఉత్సాహంగా హ్యాపీసండే



నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో పుష్కర్‌ఘాట్‌లో హ్యాపీసండే కార్యక్రమం ఆదివారం ఆహ్లాదంగా జరిగింది. యువతీ, యువకులు, నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సంజీవ్‌నగర్ మున్సిపల్ స్కూలు విద్యార్థుల కోలాటం ఆహ్లాదంగా సాగింది. ఊటలంక మున్సిపల్ స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన భారతమాతకు జేజేలు దేశభక్తి గీతం, బ్రహ్మకుమారీస్ వ్యక్తిత్వ వికాసంపై ప్రసంగాలు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రుషిహేళి సంస్థ ప్రదర్శించిన పవర్ యోగా ఆశ్చర్యపరిచింది. కార్యక్రమంలో కార్పొరేషన్ ఉప కార్య నిర్వాహక అధికారి ఫణిరామ్, గొర్రెల సురేష్, శ్రీనివాస్, రాజేష్, ఎం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

– కంబాలచెరువు





వేమగిరిలో కాపు యువత నిర్బంధం



కడియం పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న అంబాజీపేట కాపు యువత

కడియం : అంబాజీపేట మండలంలోని వివిధ గ్రామాల నుంచి కిర్లంపూడికి కార్లలో వెళుతున్న కాపు యువతను ఆదివారం కడియం మండలం వేమగిరి వద్ద పోలీసులు నిర్బంధించారు. 22 మంది యువకులను అక్కడి నుంచి కడియం స్టేషన్‌కు తరలించారు. కాగా.. తాము పోలీసు అధికారుల అనుమతితోనే కిర్లంపూడి వెళుతున్నామని చెప్పినప్పటికీ కడియం పోలీసులు నిర్బంధించడంపై కాపు యువత, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు స్టేషన్‌లో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు వారితో చర్చించి.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆపాల్సి వచ్చిందని నచ్చజెప్పారు. ఈ లోపు కడియం మండల కాపు జేఏసీ నాయకులు సంఘీభావంగా స్టేషన్ వద్దకు చేరుకుని పోలీసు అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ పి. నారాయణరావు స్టేషన్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం అంబాజీపేట తిరిగి వెళ్లిపోవాలని చెప్పి వారిని పంపించి వేశారు.

సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

కడియం : ఒక సంస్థ విజయవంతంగా నడవాలంటే అందులో పనిచేసే ఉద్యోగులే కీలకమని శ్రీ రామదాసు పేపర్‌బోర్డ్స్ అధినేత నల్లమిల్లి వెంకటరెడ్డి అన్నారు. సంస్థలో పనిచేసే ఉద్యోగుల పిల్లలకు గత పదేళ్లుగా ఇస్తున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా స్కాలర్‌షిప్‌లు అందజేశారు. జేగురుపాడులోని ఫ్యాక్టరీ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లలకు తమ వంతు తోడ్పాటు నందించడం ఆనందంగా ఉందన్నారు. 150 మంది విద్యార్థులకు సుమారు రూ. లక్ష మొత్తాన్ని పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీజీఎస్ పబ్లికేషన్స్ అధినేత శీరం రామారావు, విశిష్ట అతిథిగా విచ్చేసిన ఏ.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రామదాసు సంస్థ యాజమాన్యం కార్మికుల పిల్లల విద్యాభివృద్ధికి చేస్తు న్న సేవలను అభినందించారు. వీజీఎస్ తరపున విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నల్లమిల్లి వెంకటరెడ్డి, కమల దంపతులను ఉద్యోగులు సత్కరించారు. సంస్థ డైరెక్టర్లు శివశంకర్ రెడ్డి, పద్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వెంకటరెడ్డి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

నేడు ప్రజావాణి

కోటగుమ్మం : స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుంది. ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ విజయరామరాజు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చు.

ప్రమాదకరంగా గొయ్యి



గానుగ వీధిలో ప్రమాదకరంగా ఉన్న గొయ్యి

కోటగుమ్మం : ఆ గొయ్యి తీసి సుమారు నెల రోజులు గడుస్తోంది. ఒక ప్రయివేటు సంస్థ తన పనుల నిమిత్తం దానవాయిపేట గానుగ వీధిలోని ఒక మలుపులో గొయ్యి తీసి అలానే వదిలేసింది. పనులు పూర్తయి రోజులు గడుస్తున్నా దాన్ని పూడ్చడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. సరిగ్గా అది మలుపులో ఉండడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే గొయ్యి తవ్వినప్పుడు తీసిన మట్టిని రోడ్డుకు కాస్త అడ్డంగా వేయడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. ఈ ప్రాంతంలో కనీసం విద్యుత్ దీపం లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉంది.

సాక్షి
తూర్పుగోదావరి | సోమవారం | ఆగస్టు | 28 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
→ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
→ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) పిరం దీవులు – కథియవార్ తీరం
   2) నొరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైపొలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైద్గా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధుశాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకోస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కవ్రత్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్టీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) దుదుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుండ్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – ఛత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర





24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపీనాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జుహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేలి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కవ్రత్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేలి
    3) పిట్టీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదాస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మో లియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special
Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350\times\frac{60}{100}\times\frac{30}{100} + 350\times\frac{40}{100}\times\frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400\times\frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120\times\frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400\times\frac{65}{100} + 120\times\frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188\times\frac{3}{2} = \frac{1}{2}\times188\times\frac{3}{2} = 47\times3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⟹ 141
∴100% ⟹141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\%\text{ of }480 + 60\%\text{ of }200 + 75\%\text{ of }120}{3}$
$= \frac{192+120+90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x+18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
∴ $x = \sqrt{6889} = \pm83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ ∴ $y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24}\times100 - \frac{192.4}{13}\times100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25+10)-(13+10)}{(25+10)}\times100$
$= \frac{35-23}{35}\times100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30}\times8}{\frac{264.5}{23}\times14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30-25}{25}\times100 = 20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74
Ans: a

17. $\frac{17}{9}\times1638\times\frac{19}{7}\times\frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7+8+2+4)\left(\frac{2}{3}+\frac{7}{9}+\frac{8}{9}+\frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24+28+32+21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





అయినవిల్లి వినాయకునికి 'శుభలేఖ' సుధాకర్ పూజలు



విఘ్నేశ్వరస్వామి సన్నిధిలో 'శుభలేఖ' సుధాకర్

అయినవిల్లి (పి.గన్నవరం) : అయినవిల్లి విఘ్నేశ్వరస్వామిని ప్రముఖ సినీనటుడు 'శుభలేఖ' సుధాకర్ ఆదివారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ప్రధానార్చకులు అయినవిల్లి సూర్యనారాయణమూర్తి, ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణ, ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజలనంతరం సుధాకర్‌ను వేదపండితులు ఆశీర్వదించి, స్వామివారి శేషవస్త్రాలు, చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఆలయంలోని ఉప ఆలయాల్లో కొలువైన అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామి, కాలభైరవస్వామివార్లను, ముక్తేశ్వరంలోముక్తికాంత సమేత క్షణముక్తేశ్వరస్వామివారిని సుధాకర్ దర్శించి పూజలు చేశారు.

ఆంధ్ర నాట్య వికాసానికి కృషి చేస్తా

సదస్సు ముగింపులో ఎంపీ మురళీమోహన్

రాజమహేంద్రవరం కల్చరల్ :

రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర నాట్యాన్ని ప్రోత్సహించడానికి అన్ని చర్యలూ తీసుకునేలా కృషి చేస్తానని ఎంపీ మాగంటి మురళీమోహన్ హామీ ఇచ్చారు. రాష్ట్రభాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నగరానికి చెందిన కళాప్రియ నృత్యకళాక్షేత్రం, విజయవాడకు చెందిన రామకృష్ణ కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రనాట్య సదస్సు ముగింపుసభను నగరపాలక సంస్థ కమిషనర్ విజయ రామరాజు జ్యోతిప్రకాశనం చేసి ప్రారంభించారు. ముగింపు సభలో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



ఆంధ్ర నాట్యాన్ని ప్రదర్శిస్తున్న నాట్య విద్యార్థినులు

ఇలాంటి సదస్సులు అవసరం

నటరాజ రామకృష్ణ వద్ద నాట్యం నేర్చుకుని అనేక ప్రదర్శనలు ఇచ్చాను. నేటికీ ఆంధ్రనాట్యం అంటే తెలియనివారు ఉండటం శోచనీయం. ఆంధ్రనాట్యానికి ప్రాచుర్యం కలిగించడానికి ఇటువంటి సదస్సులు అవసరం.

- దువ్వూరి వత్సలేంద్ర, ఉమ్మడి హైకోర్టు న్యాయవాది

అతి ప్రాచీనమైన ఆంధ్ర నాట్యానికి మరింత ప్రాచుర్యం కల్పించాలని కమిషనర్ అన్నారు. ప్రతి ఆదివారం పుష్కరాలరేవు వద్ద నిర్వహిస్తున్న హ్యాపీ సండేలో ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తామన్నారు. హైదరాబాద్‌కు చెందిన 'పేరిణి రుద్ర' పేరిణికుమార్ మాట్లాడుతూ ఆంధ్రనాట్యానికి, పేరిణికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. ప్రముఖ నాట్యాచార్యుడు డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రశబ్దాన్ని ఆమోదించకపోవడంతో, అక్కడ ఆంధ్ర నాట్యాన్ని పేరిణిలాస్యంగా ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నటరాజ రామకృష్ణ సమాధి వద్ద మందిరాన్ని నిర్మించాలని కోరారు.

ఆంధ్రనాట్యాన్నీ ప్రోత్సహించాలి

మేము ఏ నాట్యసాంప్రదాయానికీ వ్యతిరేకం కాదు. మిగతా నాట్యాలను ప్రోత్సహించినట్టే అతి ప్రాచీనమైన ఆంధ్రనాట్యాన్ని ప్రోత్సహించాలని, నాట్యగురువులకు ఆర్థికంగా సహాయ సహకారాలను అందించాలని కోరుతున్నాను.

- ఆచంట చంద్రశేఖర్, వ్యవస్థాపకుడు, కళాప్రియ నృత్యకళాక్షేత్రం

ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన నాట్యగురువుల వద్ద శిక్షణ పొందిన కళాకారులు నాట్యప్రదర్శనలను నిర్వహించారు. ఆచంట చంద్రశేఖర్, కళాకృష్ణ, శారదారామకృష్ణ, లీలాసాయి, కళాభిమానులు హాజరయ్యారు.

రసజ్ఞ తన్మయుడు చిన్మయ బ్రహ్మకవి

ప్రజ్ఞా రాజహంస చింతలపాటి శర్మ

రాజమహేంద్రవరం కల్చరల్ : పురాతన కవులకు దీటుగా ఎదిగిన విద్వత్ కవులలో చేబోలు చిన్మయ బ్రహ్మకవి ప్రముఖుడని రాష్ట్రపతి పురస్కారగ్రహీత, ప్రజ్ఞా రాజహంస చింతలపాటి శర్మ పేర్కొన్నారు. నన్నయ వాఙ్మయ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆదిత్య డిగ్రీకళాశాల ఆడిటోరియంలో 'నెలనెలా నన్నయ' కార్యక్రమాలలో భాగంగా జరిగిన సాహితీసభలో శర్మ చిన్మయ బ్రహ్మకవి సాహిత్యంపై ప్రసంగించారు. చిన్మయ బ్రహ్మకవి సంస్కృతాంధ్రాలు రెంటిలో ఆయన రచనలు చేశారని, నన్నయలోని మధుర భావాలు, శ్రీనాథుని రచనల్లోని ప్రౌఢ సమాసాలు ఆయన కవిత్వంలో చూడవచ్చన్నారు. కాళిదాసు మేఘసందేశానికి దీటుగా చిన్మయబ్రహ్మకవి 'మందానిల సందేశము' అనే గ్రంథాన్ని సంస్కృతభాషలో రచించారని, తెలుగులో 12 పద్యగ్రంథాలు, రెండు సంస్కృత కావ్యాలను అందించారని చెప్పారు. చిన్మయ బ్రహ్మకవి సతీమణి గంగారత్నంను సత్కరించారు. సభకు అధ్యక్షత వహించిన రాజగురు డాక్టర్ ఎం.ఆర్.వి.శర్మ చిన్మయ బ్రహ్మకవితో తనకుగల వ్యక్తిగత అనుబంధాన్ని వివరించారు. ముందుగా చిన్మయబ్రహ్మకవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, నన్నయ వాఙ్మయ వేదిక అధ్యక్షుడు కర్రి రామారెడ్డి , చిన్మయ బ్రహ్మకవి కుమారుడు లీలా హరినాథ శర్మ, సాహితీవేత్తలు జోరా శర్మ, పెరుమాళ్ళ రఘునాథ్, కాశీ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యుడు జోస్యుల సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



చిన్మయ బ్రహ్మకవి అర్ధాంగి గంగారత్నంను సత్కరిస్తున్న నిర్వాహకులు

అలరించిన సంజయ్ నృత్యం



అన్నాబత్తుల లక్ష్మీమంగతాయారు, లీలసాయిలను సత్కరిస్తున్న మురళీమోహన్

హైదరాబాద్ నుంచి వచ్చిన సంజయ్ నృత్యప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. 'దిగ్దర్శకుడు కె.విశ్వనాథ్ నా కార్యక్రమం ఆహ్వానపత్రాన్ని చూసి, నన్ను శృతిలయలు సినిమాకు ఎంపిక చేశారు. బాలనటుడిగా నటించాను. ప్రముఖ నటుడు మమ్ముట్టితో కలసి నేను నటించిన ఆ సినిమా ప్రేక్షకులను ఎంతగా అలరించిందో ప్రత్యేకం చెప్పనక్కరలేదు. తరువాత ఏ సినిమాలో నటించలేదు. హెచ్.ఎస్.బి.సి. సంస్థలో పని చేస్తున్నాను. రెగ్యులర్‌గా నృత్యప్రదర్శనలలో పాల్గొంటున్నాను' అని 'శృతిలయలు సినిమాలో బాలనటుడిగా నటించిన సంజయ్ 'సాక్షి'కి చెప్పారు. కాగా ముమ్మిడివరానికి చెందిన కేంద్రసంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత అన్నాబత్తుల లక్ష్మీమంగతాయారు, ఉత్తమనర్తకి అవార్డు గ్రహీత అన్నాబత్తుల లీలసాయిలను ఎంపీ మురళీమోహన్ సత్కరించారు.